ఆస్పత్రికి బీపీ మిషన్ కిట్లు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం బిపి మిషన్ కిట్లను సర్పంచ్ నారగాని దేవేందర్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ సెంటర్లలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ కిట్లను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ గుర్రం తిరుపతి గౌడ్, నారగాని మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

నవతెలంగాణ-గోవిందరావుపేట

బీఆర్ఎస్‌తోనే గ్రామీణ ప్రాంతాలు పూర్తిస్థాయిలో అభివృద్ధిని సాధించాయని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ అజ్మీర ప్రహ్లాద అన్నారు. శుక్రవారం మండలంలోని బాలాజీ నగర్ పంచాయతీ పరిధిలోని సంద్రగూడెం గ్రామంలో సర్పంచ్ ఇస్లావత్ మౌనిక వినోద్ ఆధ్వర్యంలో నూతన సీసీ రహదారుల నిర్మాణ పనులను ప్రారంభించారు. డాక్టర్ ప్రహ్లాద హాజరై పూజా కార్యక్రమాలు నిర్వ హించి రహదారి పనులను ప్రారంభించి మాట్లాడారు. ప్రతి గ్రామంలో ఆశించినంత మేర అభివృద్ధి జరిగింది అంటే అది బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ సర్పంచ్ భూక్యా మోహన్. లక్ష్మీపురం సర్పంచ్ లావుడ్య స్వాతివాగ. మాలోత్ గాంధీ. లావుడ్య గణేష్ లాల్.జర్పుల జగన్. లాకావత్ నర్సింహ.భూక్యా వెంకటేష్.లాకావత్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



సంఖ్య బారెడు.. చదువు మూరెడు..

తూ తూ మంత్రంగా..
ఉమ్మడి వరంగల్ బడిబాటలో 19,757 ప్రవేశాలు

నవతెలంగాణ- వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం జరుగలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జూన్ 3వ తేదీన ప్రారంభమైన బడి బాట ఈనెల 9వ తేదీ వరకు జరిగింది. 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు బడిబాటలో భాగంగా వివిధ కార్యక్రమాలను ఆయా పాఠశాలల్లో నిర్వహించాల్సి ఉన్నా, ఆ మేరకు జరుగలేదని తెలు స్తుంది. పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య మాత్రం గణనీ యంగా పెరిగినట్లు కనిపిస్తుంది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 3,379 పాఠశాలలుండగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో 2023-24 విద్యా సంవత్సరంలో 19వేల757 మంది పిల్లలను పాఠశాలల్లో చేర్పించినట్లు విద్యాశాఖాధికారులు తెలిపారు. జూన్ 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాల్సి వుండగా, 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు ప్రతి పాఠశాలలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను విద్యాశాఖ ఉన్నతాధికారులు నిర్దేశించారు. క్షేత్రస్థాయిలో మాత్రం ఈ కార్యక్రమాలు సక్రమంగా అమలు కాకపోవడం గమనార్హం. విద్యార్థులను చేర్పించడం బాగానే వుంది. మన వూరు - మన బడి, మన బస్తీ - మన బడి పథకం కింద మౌళిక వసతుల కల్పన చేపట్టారు. కాని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించడానికి అవసరమైన ఉపాధ్యాయులను మాత్రం రాష్ట్ర ప్రభుత్వం నియమించడం లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బడిబాటలో భాగంగా ఈనెల 12న మన ఊరు - మన బడి, మన బస్తీ - మన బడి కార్యక్రమం నిర్వహించాల్సి ఉంది. 13న తొలిమెట్టు, 14న సామూహిక అక్షరభ్యాసం, 15న చిన్నారులు, బడి బయట ఉన్న విద్యార్థుల నమోదు, 16న పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంపై అవగాహన, 17న బాలికల విద్య, కెరీర్ గైడెన్స్ నిర్వహించాల్సి ఉంది. ఈనెల 10 నుండి 17వ తేదీ వరకు జరిగే కార్యక్రమాలను గాలికొదిలేశారు. మొక్కుబడిగా ఫోటోలు తీసి పెట్టడం తప్పా క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేసిన దాఖలాలు లేవు.

తొమ్మిదేండ్లుగా ఉపాధ్యాయుల నియామకాలేవీ..?

నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి, చివరకు రాష్ట్రం ఏర్పడ్డా గత తొమ్మిదేండ్లుగా ఉపాధ్యాయుల నియామకాలను మాత్రం చేపట్టకపోవడం విమర్శలకు తావిచ్చింది. బిఇడి, డిఇడి విద్యనభ్యసించిన వేలాది మంది నిరుద్యోగంలో మగ్గిపోతున్నారు. వీరంతా డిఎస్సీ నోటిఫికేషన్ వేస్తారని ఆశించారు. ఇందుకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సీని పూర్తిగా రద్దు చేయడంతో ఉపాధ్యాయ విద్యనభ్యసించిన వారు తీవ్ర ఆందోళనలో వున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2,325 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా వున్నాయి. వరంగల్ జిల్లాలో 500, జనగామలో 474, మహబూబాబాద్‌లో 409, ములుగులో 307, హన్మకొండలో 271 ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా వున్నాయి. భూపాలపల్లి జిల్లాలో 364 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.



(ఫైల్)

నత్తనడకన పనులు..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మన వూరు - మన బడి పథకంలో భాగంగా తొలి విడతలో 1,164 పాఠశాలలను గుర్తించి పనులు చేపట్టగా, ఇప్పటి వరకు కేవలం 171 ప్రభుత్వ పాఠశాలల్లోనే పనులు పూర్తయ్యాయి. మరో 993 పాఠశాలల్లో పనులను పూర్తి చేయాల్సి వుంది. ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన మన వూరు - మన బడి పథకం ఆచరణలో వేగంగా పనులు జరగడం లేదు. ఈ పథకంతో పాఠశాల్లో అనూహ్యమైన మార్పులు వస్తాయని విద్యావేత్తలు భావించారు. క్షేత్రస్థాయిలో మాత్రం ఇందుకు భిన్నంగా జరుగుతుండడం విమర్శలకు తావిచ్చింది. ఇకనైనా ఈ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో మొదటి విడత పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



'బడిబాట' ద్వారా విద్యార్థుల సంఖ్య పెంచాలి

డీఈఓ ఎండీ అబ్దుల్ హై

నవతెలంగాణ- హన్మకొండ

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల సంఖ్యను పెంచాలని హన్మకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ హై విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎండి అబ్దుల్ హై కేజీబీవీ భీమదేవరపల్లి, జడ్‌పిహెచ్ఎస్ భీమదేవరపల్లి, టీఎస్ మోడల్ స్కూల్ ముల్కనూరు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం డిఇఓ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల అడ్మిషన్స్ పెంచాలని మరియు అడ్మిషన్ ఉండి పాఠశాలకు హాజరు కానీ విద్యార్థులను గుర్తించి వారికి కలిగిన సమస్యలు తెలుసుకొని పాఠశాలలో చేర్పించాలని సర్కారు బడులలో చదవడం వలన ప్రయోజనాలను తెలియజేయాలని అన్నారు. సర్కారు బడులలో హైలీ క్వాలిఫైడ్ టీచర్స్ ఉంటారని వారి పర్యవేక్షణలో విద్య నేర్చుకోవడం వలన వారి యొక్క భవిష్యత్తు మంచి ఉన్నత స్థితిలో ఉంటుందన్నారు.కొత్తగా అడ్మిషన్ పొందిన వారికి వెంటనే స్కూల్ యూనిఫామ్స్ మరియు టెక్స్ బుక్స్ ఇవ్వాలని సంబంధిత ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులకు ఇచ్చే ప్రత్యేకమైన తరగతులు జూన్ నెల నుండే ప్రారంభించాలన్నారు. విద్యార్థులకు సబ్జెక్టులో ఒక లెసన్ పూర్తికాగానే స్లిప్ టెస్టులు నిర్వహించాలన్నారు. మంచి ఉత్తీర్ణతకు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు కష్టపడి వారి యొక్క బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. దీని ద్వారా మంచి మార్కులతో కూడిన ఎక్కువ ఉత్తీర్ణత శాతాన్ని పెంచవచ్చు అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎండి అబ్దుల్ హై మోటివేషన్ క్లాసెస్ తీసుకున్నారు.

పంటల సాగు మెలకులపై రైతులకు అవగాహన : జిల్లా వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-చిట్యాల

వరి ప్రతి మిరప పంటల సాగు మెలకువ లపై రైతులకు అవగాహన కల్పించిన జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ శుక్రవారం మండలంలోని రైతు వేదికలో వర్షాకాల సీజన్‌లో రైతుల పంటలపై, రైతుబంధు సమన్వయ మండల కోఆర్డినేటర్ విధుల పట్ల, రైతుల పంటలపై మెలకువలు అవగాహన, పలు విషయాలను రైతులకు వివరించారు. రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ హింగే మహేందర్ పాల్గొని మాట్లాడుతూ రైతులు పండించే వరి పంట 1001 రకాన్ని రైస్ మిల్లర్లు కొనుగోలు చేయడానికి సుముఖంగా లేరని దానికి బదులుగా వేరొక వరి పంట రకాన్ని రైతులు పండించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న వర్షాకాల సీజన్‌లో ప్రత్యామ్నాయ వరి పంటను రైతులు సాగు చేయాలని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన రైతుబంధు మండల కోఆర్డినేటర్ మడికొండ రవీందర్రావు జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్టా సురేష్ చిదిరాల సరోజనులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఏఈఓలు రమణ కుమార్, సందీప్ కుమార్, సన్నీ రైతులు తదితరులు పాల్గొన్నారు.





భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

సింగరేణి ఓసీ త్రీ ముందు నిర్వాసితుల ధర్నా

నవతెలంగాణ-గణపురం

ఓసి త్రీలో భూములు కోల్పోతున్న నగరంపల్లి భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని శుక్రవారం సింగరేణి ఓసిత్రీ ముందు ధర్నా చేశారు. ముఖ్యఅతిథిగా వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ హాజరై మాట్లాడారు. నగరం పల్లె గ్రామానికి చెందిన దాదాపు 100మంది నిరుపేదలకు అప్పటి టిడిపి ప్రభుత్వం ఐదు ఎకరాలు భూమి కొనుగోలు చేసి ఒక్కొక్కరికి రెండు గుంటల చొప్పున పంపిణీ చేసిందన్నారు. ఇప్పటివరకు ఆ భూమి ఎవరికి పంచకపోవడంతో ఆ భూమి అలాగే ఉందన్నారు. ఆ భూమి ప్రస్తుతం ఓ సిత్రిలో పోతుండగా నిరుపేద భూ నిర్వాసితులు తమకు పంపిణీ చేసిన రెండు గుంటల భూమి తమకు ఇవ్వాలన్నారు. ఓసి త్రీ లో పోతున్న ఆ రెండు గుంటల భూమికి సింగరేణి అధికారులు 2013 చట్టం ప్రకారం గుంటకు ఆరున్నర లక్షల రూపాయల చొప్పున నష్ట పరిహారం అందించి పునరావాస ప్యాకేజీ అందించాలన్నారు. లేదంటే ఈ భూమిలో సింగరాణి అధికారులను కాలు పెట్టనివ్వమని హెచ్చరించారు. ఈ ధర్నా లో సర్పంచ్ కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, సుంకరి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాటు సారాయి అమ్ముతున్న ఇద్దరు మహిళలకు జైలు శిక్ష : ములుగు ఎక్సైజ్ సీఐ

నవతెలంగాణ - ములుగు

నాటు సారాయి అమ్ముతున్న ఇద్దరి మహిళలకు ములుగు తహసిల్దార్ జైలు శిక్ష విధించినట్లు ములుగు ఎక్సైజ్ సీఐ సుధీర్‌కుమార్ శుక్రవారం తెలిపారు. మల్లంపల్లి గ్రామానికి చెందిన ఈరెల్లి రమ, కాసిందేవ్ పేట కు చెందిన అజ్మీర సారక్క అనే ఇరువురు మహిళలు నాటు సారాయి అమ్మకం చేస్తుండగా గతంలో పట్టుబడగా వారిని ములుగు తహసిల్దార్ ఎదుట హాజరు పరిచారు. వారు లక్ష రూపాయలు పూచికత్తుతో ఒక సంవత్సరం కాలానికి బైండోవర్ చేసినట్టు తెలిపారు. వారు తిరిగి నాటు సారాయి అమ్ముతూ పట్టుపడగా తిరిగి కేసు నమోదు చేసి ములుగు తాహాసిల్దార్ ఎదుట హాజరు పరిచామని అన్నారు. ములుగు తాసిల్దార్ ఆదేశాల మేరకు వారిని ఒక సంవత్సరం కాలానికి బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందునకు జైలు శిక్ష విధించారని తెలిపారు. ఈ మేరకు ఇరువురిని నర్సంపేటలో మహిళా ప్రత్యేక జైలుకు తరలించినట్టు చెప్పారు. ఎవరైనా నాటు సారాయి తయారుచేసిన, అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్ తెలిపారు.

అప్పుల బాధ తట్టుకోలేక ఉరివేసుకొని ఒకరి ఆత్మహత్య

నవతెలంగాణ-చిట్యాల

ఆర్థిక పరిస్థితులు తట్టుకోలేక వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని జడలపేట గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్సై ఎండి శకాన్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి జడల్ పేట గ్రామానికి చెందిన తణుకు వికాస్ (35) ఆర్థిక పరిస్థితులు తట్టుకోలేక ఎవరూ లేని సమయంలో తన ఇంట్లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిపారు మతుడు తన మరణ వాంగ్మూలాన్ని రాసి తన అంగీ జేబులో పెట్టుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిపారు. మతుడి భార్య తణుకు శ్రావణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఎండి శఖన్ తెలిపారు.

'తూర్పు'లో కనిపించని కాంగ్రెస్

దశాబ్ది దగ నిరసనలు 'కొండా' మౌనంపై పార్టీ శ్రేణులు గందరగోళం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తుండగా, దీనికి ధీటుగా టిపిసిసి పిలుపు మేరకు అన్ని నియోజకవర్గాల్లో దశాబ్ది దగ నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించింది. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలను పార్టీ నేతలు నిర్వహించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మాత్రం దశాబ్ది దగ నిరసన కార్యక్రమాలు ఎక్కడా కనిపించలేదు. వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ మంత్రి కొండా సురేఖ ఈ కార్యక్రమాన్ని ఎక్కడా నిర్వహించకపోవడం గమనార్హం. దీంతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గందరగోళంలో పడ్డాయి. గత నాలుగైదు రోజులుగా వరంగల్ తూర్పు నియోజకవర్గ కేంద్రంగా నియోజకవర్గ ఇన్‌చార్జి కొండా సురేఖ భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు పలుమార్లు ప్రెస్‌మీట్‌లు నిర్వహించి అధికార బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలపై ఘాటైన విమర్శలు చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో వరంగల్ తూర్పులో కొండా సురేఖను గెలిపిస్తానని ప్రకటించారు. దీంతో పార్టీ శ్రేణులు పార్టీ కార్యక్రమాలు ఇక ప్రారంభమవుతాయని ఆశించారు. ఇందుకు భిన్నంగా గురువారం నిర్వహించాల్సిన దశాబ్ది దగ కార్యక్రమానికి సంబంధించి ఎలాంటి సమాచారాన్ని పార్టీ శ్రేణులకు ఇవ్వకపోవడంతో అయోమయంలో పడిపోయారు. మధ్యాహ్నం వరకు ఈ కార్యక్రమం సమాచారం వస్తుందని ఆశించి భంగపడ్డ నేతలు అనంతరం ఇళ్లకు వెళ్లిపోయారు. కొంత మంది పార్టీ నేతలు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. వరంగల్ డిసిసి అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ నియమితులయ్యాక వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎర్రబెల్లి స్వర్ణ, కొండా వర్గాల మధ్య బాహాబాహి జరిగింది. డిసిసి అధ్యక్షురాలు స్వర్ణ సైతం 'తూర్పు' నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం నిర్వహించకపోవడం గమనార్హం.



టిపీసీసీ అలసత్వం..

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు జరగాల్సిన కార్యక్రమాలు ఒక్కటీ జరుగకపోయినా, రాష్ట్ర నాయకత్వం ఉదాసీనంగా వ్యవహరించడాన్ని పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. ఈ నియోజకవర్గానికి నియమితులైన కోఆర్డినేటర్లు ఇక్కడి పరిస్థితులు రాష్ట్ర నాయకత్వానికి నివేదిస్తున్నా, ఎందుకనో రాష్ట్ర నాయకత్వం 'తూర్పు'లోని నాయకత్వ అలసత్వంపై చర్యలు తీసుకోకపోవడం పట్ల అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా ఇప్పటికైనా రాష్ట్ర నాయకత్వం 'తూర్పు'పై దృష్టి కేంద్రీకరించి నాయకత్వాన్ని బలోపేతం చేయడమే కాకుండా క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలు విజయవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలు కోరుతున్నారు.

'కొండా' మౌనంపై గందరగోళం

ఘాటైన విమర్శలు చేసే 'కొండా' దంపతులు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను నిర్వహించడం లేదు. 'తూర్పు'లో గెలుపు మాదేనని ప్రకటిస్తారే తప్పా క్షేత్రస్థాయిలో ఒక్క కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం లేదు. కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించిన అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ పార్టీ కార్యక్రమాలు పెరిగాయి. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మాత్రం అసలు పార్టీ కార్యక్రమాల ఊసే లేదు. పార్టీ టికెట్ మాత్రం మాదేనని ఘంటాపథంగా 'కొండా' దంపతులు చెబుతారు. దీంతో సగటు కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్ర నిరాశ, నిస్పృహల్లో మునిగిపోయారు.

జాడ లేని కోఆర్డినేటర్

వరంగల్ తూర్పు నియోజకవర్గానికి పార్టీ కోఆర్డినేటర్‌గా జువ్వాడి ఇందిరా రావును నియమించారు. ఈ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను నిర్వహించాల్సి వుంది. కోఆర్డినేటర్ జువ్వాడి ఇందిరా రావు నియామకం జరిగిన నాటి నుండి నేటి వరకు వరంగల్ తూర్పు నియోజకవర్గానికి రాకపోవడం గమనార్హం. గతంలో నియోజకవర్గంలో ఒక నిరసన కార్యక్రమాన్ని మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్యను ఇన్‌చార్జిగా నియమించగా, రాజయ్యను కూడా రానీయలేదన్న ఆరోపణలున్నాయి. దీంతో 'తూర్పు' కాంగ్రెస్ ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. చివరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్‌లో 'కొండా' దంపతులు వున్నట్టు కాదు, పోయినట్టు కాదని, వాళ్ల పార్టీ కార్యక్రమాలు చేయడం లేదు.. చేసేవాళ్లను చేయనీయడం లేదని విమర్శిస్తున్నారు.



పల్లె ప్రగతి నివేదన యాత్ర....

దిగ్విజయానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు
ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

నియోజకవర్గంలో 21 రోజుల పల్లెప్రగతి నివేదన యాత్ర దిగ్విజయానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 3వసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తలనీలాలు సమర్పించారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే 21 రోజుల పాటు యజ్ఞం వలె చేపట్టిన పల్లెప్రగతి నివేదన యాత్ర-పల్లెనిద్ర కార్యక్రమం గురువారంతో ప్రజల భాగస్వామ్యం, బీఆర్ఎస్ శ్రేణుల సహకారంతో దిగ్విజయంగా ముగిసిందన్నారు. జూన్-2, 2023 నుండి నేటికీ 21 రోజులపాటు ఒక యజ్ఞం, ఒక ఉద్యమంలా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గంలో పల్లె ప్రగతి నివేదన యాత్ర-పల్లెనిద్ర చేపట్టినట్లు తెలిపారు. 21 రోజులపాటు వివిధ రకాల ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొంటూనే రోజుకు 8 నుండి 10 గ్రామాలు తిరుగుతూ చివరి గ్రామంలో రాత్రి రచ్చబండ నిర్వహించి ఆ గ్రామంలో రైతువేదికలలో పల్లెనిద్ర చేయడం జరిగిందన్నారు. గతంలో చేసిన 30 రోజులు ప్రస్తుతం చేసిన 21 రోజులు మొత్తంగా 51 రోజులు నియోజకవర్గంలో పల్లెనిద్రలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ బొమ్మిశెట్టి సరితా బాలరాజు, నియోజక వర్గ కో ఆర్డినేటర్ పోలేపల్లి రంజిత్ రెడ్డి, సర్పంచ్ ఉద్దే మారి రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, సోషల్ మీడియా ఇంచార్జీ రంగు రమేష్, ఏఎంసీ డైరెక్టర్ రంగు హరీష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టం కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టం కార్యాలయాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ , ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి పీ. నారాయణబాబు జిల్లా సబ్ కోర్ట్ ప్రాంగణం లో గురువారం ప్రారంభించారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఈ కార్యాలయాన్ని ఏర్పాటుచేసింది.కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్జి తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ నుండి ప్రసారం అయిన వర్చ్యువల్ ఇనాగరేషన్ కార్యాక్రమాన్ని వీక్షించారు. అనంతరం లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం లో సేవలు అందించడానికి ముగ్గురు న్యాయవాదులను నియమించి నియామక పత్రాలను అందజేశారు. న్యాయవాది మెరుగు రవీందర్ చీఫ్ గా, న్యాయవాది కంప అక్షయని డిప్యూటీ చీఫ్‌గా, న్యాయవాది గార్లపాటి ప్రియాంకను అసిస్టెంట్‌గా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్‌లో నియమించి వారికి నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్జి మాట్లాడుతూ ప్రతి పౌరుడికి సమ న్యాయం అందించడానికి ఏర్పడిందే లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టం అని అన్నారు. పేదరికం, ధన బలం, కండ బలం, ఆర్థిక స్థోమత ల వలన పౌరులు సరిఅయిన సమయంలో న్యాయం పొందలేక కొన్ని రోజుల తరబడి జైళ్లల్లో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాంటి వారికి జన్మతః వచ్చిన హక్కులను, రాజ్యాంగపు హక్కులను కాపాడే ఉద్దేశంతో ఏర్పాటు చేసిందే లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టం అన్నారు. ఆర్టికల్ 14, 21, 22 అనుసరించి ప్రతి పౌరుడికి సమ న్యాయం అందించడమే ప్రధాన కర్తవ్యంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టం పనిచేస్తుందని తెలిపారు. ముందస్తు అరెస్టులు జరిగినా, ఇదివరకే అరెస్ట్ కాబడిన వ్యక్తులకు వుండే హక్కులను వారికి తెలియజేసే విధులను కూడా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టం నిర్వర్తిస్తుందని తెలిపారు. సరిఅయిన సమయంలో, సరిఅయిన మార్గంలో, వేగవంతంగా కేసులను పరిష్కారం చేసినప్పుడే శాంతి భద్రతలను కాపాడినట్లు అవుతుందని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామ్ చందర్ రావు, భూపాలపల్లి డీఎస్పీ శ్రీ రాములు , కొత్తగా నియమింపబడిన చీఫ్, డిప్యూటీ చీఫ్, అసిస్టెంట్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆదులాపురం శ్రీనివాస్, న్యాయవాదులు, పోలిసు సిబ్బంది, సింగరేణి సంస్థ ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల ప్రతినిధులు కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



టిడిపి భూపాలపల్లి కోఆర్డినేటర్ గా జనార్దన్ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలుగుదేశం పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ గా మొక్కిరాల జనార్దన్ రావు ని నియమిస్తూ గురువారం హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్ లో తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నియామక పత్రము అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా టిడిపి భూపాలపల్లి కోఆర్డినేటర్ గా నియామకం అయ్యిన జనార్దన్ రావు మాట్లాడుతూ పార్టీ కోఆర్డినేటర్ నియమించినందుకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గార్కి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుకాసాని జ్ఞానేశ్వర్ గార్కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఇది తెలుగుదేశం పార్టీ పట్ల సిద్ధాంతం పట్ల చూపెట్టిన అంకితభావం, క్రమశిక్షణకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నానని తెలిపారు. ఈ నియామకాన్ని ప్రోత్సాహంగా, బలంగా పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకొని పోయి, ప్రజల అభిమానాన్ని పొంది తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు.



ములుగులో ఒలంపిక్స్ డే రన్ - 2023

పరుగు ను జెండా ఊపి ప్రారంభించిన డీఎస్పీ రవీందర్

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద డిఎస్పి ఎన్ రవీందర్ జెండా ఊపి ఒలంపిక్స్ డే పరుగును ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ కన్వీనర్ పగడాల వెంకటేశ్వర్ రెడ్డి, డివైఎస్ఓ పివిఆర్ చారి,పిఈటి అసోసియేషన్ అధ్యక్షుడు కార్యదర్శి మల్లయ్య, వేణు,ఎస్జిఎఫ్ కార్యదర్శి మదన్ మోహన్, కోచ్ వి.కుమారస్వామి వివిధ పాఠశాల నుండి ఫిజికల్ డైరెక్టర్స్, పీఈటిలు శ్రీధర్, రవి ,రాజకుమార్ ,లక్ష్మణ్ లావనిక, లావణ్య సురేష్ ,భాస్కర్ కార్తీక్, టిడబ్ల్యు స్పోర్ట్స్ ఆఫీసర్ ఆదినారాయణ పాల్గొన్నారు.పరుగు బస్టాండ్ మీదుగా ఏరియా హాస్పిటల్ నుండి ప్రభుత్వ పాఠశాల మైదానం చేరి ముగింపు కార్యక్రమం నిర్వహించారు. పరుగులో పాల్గొన్న వారికి నిర్వాకులు టీ షర్ట్, స్నాక్స్అందించారు.ముగింపు కార్యక్రమంలో కన్వీనర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ములుగు చిన్న జిల్లా అయినప్పటికీ రాష్ట్రం స్థాయిలో ముందు వరుసలో ఉండే విధంగా క్రీడల అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉన్నదని తెలిపారు.డివైఎస్ఓ,పిడి లు,పిఈటీ లు సన్మానం కార్యక్రమం నిర్వహించారు.



పోలీసుల ఆధ్వర్యంలో శ్రమదానం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని కొయ్యూర్ పోలీసుల ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. కొయ్యూర్ ఎస్ఐ నరేశ్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ కుమారస్వామి ఆధ్వర్యంలో పివినగర్ నుంచి అడవి సోమన్‌పల్లి వరకు రెండు జిల్లాల సరిహద్దుల్లో ఉన్న మానేరు వంతేనపై ఇరువైపులా రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించారు. చెట్లు రోడ్డుకు అడ్డంగా పెరగడంతో ప్రయాణికులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు కొయ్యూర్ పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి చెట్ల కొమ్మలు, పొదలు కొట్టించిన కొయ్యూర్ పోలీసులకు పెద్దపల్లి,భూపాలపల్లి జిల్లాల ప్రయాణికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బాధితులకు పోగొట్టుకున్న ఫోన్ అందజేత

నవతెలంగాణ-చిట్యాల

పోగొట్టుకున్న మొబైల్ ను 24 గంటల్లో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోను గుర్తించి బాధితుడికి అందజేసినట్టు ఎస్సై షాఖాన్ తెలిపారు. చిట్యాల మండలంలోని జడల్ పేట గాంధీనగర్ గ్రామానికి చెందిన మోడీ కిషన్ తన మొబైల్ ని ఈనెల 22న పోయినట్లు చిట్యాల పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీస్ సిబ్బంది సీఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితులు పోగొట్టుకున్న మొబైల్‌ను 24 గంటల లోపు గుర్తించి శుక్రవారం మోడీ కిషన్‌కు మొబైల్ ను అందించారు. దీంతో పోలీసులకు బాధితుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ శాఖాన్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్స్ పోయినట్లయితే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. తద్వారా మొబైల్‌ను సాఫ్ట్వేర్ ద్వారా గుర్తించడం జరుగుతుందని తెలిపారు. మొబైల్ ను గుర్తించడంలో సహాయపడిన సీసీటీఎన్ఎస్ సిబ్బంది మమతను ఎస్ఐ శాఖాన్ అభినందించారు.



ఎన్సీసి తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఎన్సీసితో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎన్సీసి అధికారి గుండెల్లి రాజయ్య, ప్రధానోపాధ్యాయులు నరసింహా స్వామి తెలిపారు.శుక్రవారం మండలంలోని మొట్లపల్లి జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో పదవ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అజయ్ నందన్ కందూరి వరంగల్ ఆదేశాల మేరకు ఎన్సీసి అధికారి గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల శిక్షణ పూర్తి చేసుకున్న ఎన్సీసి విద్యార్థులకు ఏ సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్సీసితో విద్యా, ఉద్యోగాలలో ఒక శాతం రిజర్వేషన్ ఉందని ఎన్సీసి విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విద్య, ఉద్యోగాలలో ఉపయోగపడే ఈ సర్టిఫికెట్ కోర్సులో రెండు సంవత్సరాలలో డ్రిల్,ఆయుధాల వినియోగం, మ్యాప్ రీడింగ్, అంశాలతో పాటు శారీరక, మానసిక వికాసాలతో కూడిన దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాలు, కమ్యూనికేషన్స్,సమాజంలో ఉన్న రుగ్మతలైన వరకట్న దురాచారం, లంచగొండితనం, వంటి అంశాలతో పాటు మొక్కలు నాటుట వాటిని సంరక్షించుట, పలు అంశాలపై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. రెండు సంవత్సరాల శిక్షణలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఎ సర్టిఫికేట్స్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపత్ కుమార్, వీరయ్య, ఉమారాణి,రవీందర్, శ్రీధర్ స్వామి, మధుసూదన్,రికార్డు అసిస్టెంట్ రవి ప్రసాదులు, ఎన్సీసి క్యాడేట్స్ విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొన్నారు.

ములుగు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ప్రారంభం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పివిపి లలితా శివజ్యోతి

నవతెలంగాణ - ములుగు



ములుగు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పివిపి లలితా శివజ్యోతి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల అనుసారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 17 జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో లీగల్ ఎయిట్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టంను తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ వర్చువల్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి నవీన్ రావు, ములుగు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, ఎస్ తుకారం జి, హైకోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు. అనంతరం ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, పీవీపీ లలిత శివ జ్యోతి ములుగు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, జిలా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి టి మాధవి, అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి డి రామ మోహన్ రెడ్డి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి జె సౌఖ్య, ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ వేణుగోపాల చారి,ప్రధాన కార్యదర్శి మేకల మహేందర్,న్యాయవాదులు వై నర్సిరెడ్డి, ఎమ్ వినయ్ కుమార్, బి చంద్రయ్య, ఆర్ బిక్షపతి, కే సునీల్ కుమార్, బానోతు స్వామి దాస్, కొండి రవీందర్,విజయ్, బి ప్రతాప్, రవి ప్రసాద్ రెడ్డి, సిహెచ్ రాజేందర్, ఓ రాజేందర్, డి రామ్‌సింగ్, ఆర్ రాజ్‌కుమార్, మేకల మానస, నవత,రజిత, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి రవీందర్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ములుగుకు డిగ్రీ బీసీ గురుకులం

కేసీఆర్‌కు ధన్యవాదాలు

తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ చైర్మన్ వై సతీష్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాకు డిగ్రీ గురుకుల కళాశాలను ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేయడంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శక్తి అభివృద్ధి సంస్థ చైర్మన్ వై సతీష్ రెడ్డి శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. డిగ్రీ బీసీ గురుకులాన్ని మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలిపారు. వెనుకబడిన ప్రాంతమైన ములుగు జిల్లాలో బీసీ గురుకుల డిగ్రీ కళాశాల ఏర్పాటుతో ఏర్పాటు చేసి ఎంతోమంది పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారని కొనియాడారు. పూర్తిగా గ్రామీణ ప్రాంతమైన ములుగు జిల్లా నుంచి విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి, ఖర్చు పెట్టి చదువుకోలేక ఇబ్బంది పడేవారని, డిగ్రీ బీసీ గురుకులం ఏర్పాటుతో వారి కష్టాలు తీరిపోనున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగానే గౌరవ ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎవరు అడగకున్నా ప్రజల అవసరాలను గుర్తించి వాటికి తగినట్టుగా నిర్ణయాలు తీసుకుంటున్న గొప్ప దార్శనికుడు కేసీఆర్ అని ఆయనకు జిల్లా ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారని సతీష్ రెడ్డి అన్నారు.

అనుమానిత వ్యక్తుల సమాచారం తెలపాలి : ఎస్సై

నవతెలంగాణ-వాజేడు

అనుమానిత వ్యక్తుల సమాచారం పోలీసులకు తెలపాలని వాజేడు ఎస్సై ఆర్ అశోక్ అన్నారు.వాజేడు మండలం ఎడ్జెర్ల పల్లి ముత్తారం కాలనీలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామం లోకి ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,అనుమానితులకు ఆశ్రయం కల్పిస్తే పోలీస్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బడి ఈడూ పిల్లలను తప్పనిసరిగా బడిలో చేర్పించాలని సూచించారు. గ్రామ సమస్యలపై నేరుగా పోలీసులను ఆశ్రయించవలసిందిగా కోరారు.

విత‌ంతువులను అసమానతలకు గురికాకుండా చూడాలి

బాలవికాస కోఆర్డినేటర్ ఎం ప్రశాంత్

నవతెలంగాణ- ములుగు



సమాజంలో వితంతులను అసమానతులకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని బాల వికాస కోఆర్డినేటర్ ఎం ప్రశాంత్ తెలిపారు.అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం సందర్భగా జిల్లాలోని మహమ్మద్ గౌస్ పల్లిలో శుక్రవారం గ్రామంలోని 45 మంది మహిళలకు అవగాహన సమావేశం ఏర్పాటుచేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ జూన్ 23 న ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధికారిక అంతర్జాతీయ వితంతువుల దినోత్సవంగా 2010, డిసెంబర్ లో ప్రకటించి, లక్షలాది మంది వితంతువులు ఎదుర్కొంటున్న పేదరికం, అన్యాయాన్ని పరిష్కరించడానికి కేటాయించిన ప్రత్యేకమైన రోజు ఇది అని, ప్రపంచంలో 258 మిలియన్ల వితంతువులు ఉంటే కేవలం భారత దేశంలోనే 40మిలియన్లకు పైగా ఉన్నారని, అన్నారు. గ్లోబల్ విడోస్ రిపోర్ట్ 2015 చెపుతుందనీ, కోవిడ్ -19 మహమ్మారి కారణంగా వారి సంఖ్య బాగా పెరిగిందన్నారు. ప్రపంచం మొత్తంలో భారతదేశంలోనే అత్యధిక సంఖ్యలో వితంతువులున్నారని,దాని తర్వాత చైనా రెండవ స్థానంలో ఉందని, ఇంత పెద్ద సంఖ్యలో వితంతువులు నివసిస్తున్న మన దేశంలో సమాజం వారి పట్ల ఎలా వ్యవహరిస్తుందనేది చాలా ముఖ్యమని అన్నారు. గ్రామంలో ఉన్న వితంతువులు మూడ ఆచారాల పేరుమీద తాము అనుభవిస్తున్న క్షోభ గురించి వివరించారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయించిన విధముగా నూతన ఆవిష్కరణలు, సాంకేతికతతో లింగ సమానత్వం అను అంశం ఆధారంగా ఈ ఈ సమావేశం కొనసాగిందన్నారు. బాల వికాస వివిధ అభివద్ధి పథకాలు నిర్వహిస్తున్న తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాలలోని 31 జిల్లాలలోని సుమారు 50 గ్రామాలలో పలురకాల అభివద్ధి కమిటీల ఆధ్వర్యంలో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి, ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.



ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ, డిగ్రీ కళాశాలలో బాత్రూమ్స్, లాట్ రూమ్స్ సరిగ్గా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కాలేజీలకు హాస్టల్స్ లేకపోవడం వల్ల అడ్మిషన్స్ అయిన విద్యార్థులు కూడా మళ్లీ టీసీలు తీసుకొని వేరే జిల్లాలకు పై చదువుల కోసం వెళ్తున్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించి మండల కేంద్రంలో ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే కాలేజీల ముందు పెద్ద ఎత్తున విద్యార్థులతో ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని, ధర్నాకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహదే వపూర్ మండల నాయకులు గోమాస నరేష్, మహేందర్ పాల్గొన్నారు.

రైతులకు ఇష్టం లేని విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

జిల్లా వ్యవసాయ అధికారి కేప గౌస్ హైదర్

నవతెలంగాణ - ములుగు



రైతులకు ఇష్టం లేని విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి కేపే గౌస్ హైదర్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం విత్తన, పురుగుల మందు దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ఎం సంతోష్‌తో కలిసి జిల్లా వ్యవసాయ అధికారి కెపే గౌస్ హైదర్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలైన విత్తనాలు సరఫరా చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన రైతుకు తప్పకుండా రసీదు ఇవ్వాలని అన్నారు. రైతు అడిగిన విత్తనాలను మాత్రమే ఇవ్వాలని, రైతుకు ఇష్టం లేని విత్తనాలు బలవంతంగా ఇవ్వకూడదన్నారు. నాణ్యతలేని నకిలీ విత్తనాలు అమ్మితే విత్తన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు లైసెన్స్ డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని ఆయన సూచించారు.

టీఆర్‌పిఎస్ మండల హడహక్ కన్వీనర్‌గా ప్రబాకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మండల హడహక్ కమిటీ కన్వీనర్ మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన ముడితనపెల్లి ప్రభాకర్ ను నియమిస్తూ టిఆర్ పిఎస్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ ఎలాగొండ రాజేంద్ర ప్రసాద్ అధ్వర్యంలో శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్లు అడ్డగట్ల శ్రీధర్, క్యాతం అనిల్ కుమార్, షేరు కుమారస్వామి, కందకట్ల రాజు, మండల పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

చార్జిషీట్స్ రద్దు చేయాలి

ఫ్లూయిడ్ పంపుల వినియోగం నిలిపివేస్తాం

సీఎంఓఏఐ నాయకులు

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



శ్రీరాంపూర్ ఏరియాలో ఓసిపి ఘటనకు సంబంధించి 32 మందికి అధికారులకు ఇచ్చిన చార్జిషీట్లు వెంటనే రద్దు చేయాలని సింగరేణి అధికారుల సంఘం (సీఎంఓఏఐ) నాయకులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్‌వి రావు అధ్యక్షతన జయశంకర్ జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ లో జరిగిన సమావేశంలో నాయకులు అధికారుల సమస్యలపై చర్చించి, పలు తీర్మానాలు చేశారు. యాజమాన్యం బయట ఒత్తిళ్లు, పత్రికా కథనాలకు తలొగ్గి అధికారులపై చార్జి షీట్లు ఇచ్చి వారిని ,వారి కుటుంబీకులను భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా నాలుగేళ్లుగా విచారణ పేరుతో ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. దీనివలన వారు ప్రమోషన్లు లేక బెన్ఫిట్ లు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్వేచ్ఛగా పనిచేయకుండా భయభ్రాంతులకు గురవుతున్నారని యాజమాన్యం గ్రహించాలని సూచించారు. చార్జిషీట్లు రద్దు చేయకుంటే సింగరేణి వ్యాప్తంగా ఫ్లూయిడ్ పంపుల వినియోగాన్ని వచ్చేవారం నుంచి నిలిపివేస్తామని హెచ్చరించారు. గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలైన ఐఐటి, ఐఐఎం ఫీజు రీయింబర్స్మెంట్, అధికారులకు ఉచిత విద్యుత్తు అమలు చేయలేదని గుర్తు చేశారు. 2021 -22 ఆర్థిక సంవత్సరం పేమెంట్ రిలేటెడ్ పర్ఫామెన్స్ 2007-14 కి సంబంధించిన పిఆర్పి చెల్లించాలన్నారు. సింగరేణి అధికారులకు నాలుగేళ్లకు ఒకసారి లాప్ టాప్ లు అందించాల్సి ఉండగా ఏడేళ్లయిన ఇవ్వడం లేదని, రామగుండం మెడికల్ కాలేజీలో 30శాతం సీట్లు సింగరేణి ఉద్యోగులు అధికారుల పిల్లలకు కేటాయించాలని, మూడో పిఆర్సి తర్వాత అధికారుల జీవితాల్లో తలెత్తిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు జాకీర్ హుస్సేన్, డాక్టర్ హరిప్రసాద్, సాయి కష్ణ, శైలేంద్ర కుమార్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ప్రహ్లాద్ పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని గాంధీనగర్ గ్రామంలో గురువారం బాలుడు కుంటలో పడి మృతి చెందగా శుక్రవారం మృతిని కుటుంబాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ ప్రహ్లాద్ పరామర్శించారు. బాలుని తండ్రి మాలోతు చందుకు ఆర్థిక సహాయం అందించారు. రాంనగర్ సర్పంచ్ భూక్యా మోహన్. లక్ష్మీపురం సర్పంచ్ లావుడ్య స్వాతివాగ. మాలోత్ గాంధీ. లావుడ్య గణేష్ లాల్.జర్పుల జగన్. లాకావత్ నర్సింహా.భూక్యా వెంకటేష్.లాకావత్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు



విద్యార్థినిలను లైంగికంగా వేధిస్తే చర్యలు

ఏహెచ్‌టీయు జిల్లా ఇన్చార్జి సిఐ పులి వెంకట్

నవతెలంగాణ-గణపురం

విద్యార్థినిలను లైంగికంగా వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏ హెచ్ టియు భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ పులి వెంకట్ గౌడ్ హెచ్చరించారు శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో విద్యార్థులకు లైంగికంగా వేధింపులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు వెళుతున్న విద్యార్థులను ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురిచేసిన అసభ్యకరంగా మాట్లాడిన తమ సమాచారం అందించాలన్నారు. అంతేకాక బాల కార్మికులతో పనులు చేయించిన పనిలో పెట్టుకున్న చర్యలు తప్పవన్నారు. అంతేకాక మానవ అక్రమ రవాణా, గంజాయి నివారణ, మహిళల పై జరుగు దాడులు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబల్ ప్రభాకర్, కానిస్టేబుల్ శ్రీనాథ్, స్కూల్ ప్రిన్సిపల్ సుమన్ ,సిబ్బంది, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాజ్ కుమార్, శైలజ, జిల్లా షి టీమ్ దేవేంద్ర, నరేష్, వైస్ ఎంపీపీ అశోక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పెరటి కోళ్ల పెంపకంతో అధిక లాభం

తాడ్వాయి పశువైద్యాధికారి విజయలక్ష్మి

నవతెలంగాణ- తాడ్వాయి

పెరటి కోళ్ల తక్కువ ఖర్చుతో విస్తతంగా పెంచి అధిక లాభాలు పొందవచ్చని తాడ్వాయి పశు వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. మండలంలోని బీరెల్లీ గ్రామానికి 6 యూనిట్లు, తాడ్వాయి కి 2 యూనిట్లు మొత్తం ఎనిమిది యూనిట్లు, ఒక్కొక్క యూనిట్కు 25 కోడి పిల్లలు చొప్పున మొత్తం 200 లు శ్రీనిధి కోళ్లను శుక్రవారం రైతుల కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహార లోపం నుంచి అధిగమించడానికి పెరటి కోళ్ల ద్వారా వచ్చే మాంసం, గుడ్లు ఉపయోగపడుతాయని వివరించారు. కోళ్లకు ప్రతీ మూడు నెలలకు ఒకసారి నట్టలనివారణ మందు వేయాలని సూచించారు. ప్రతీ 6 నెలలకు ఒకసారి టీకా మందును స్థానిక పశు వైద్యశాలలో తీసుకోవాలని సూచించారు. పెరటి కోళ్లతో అధిక లాభాలు పొందవచ్చు సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాజు, అటెండర్ శ్రీనాథ్, రైతులు ప్రేమ్ కుమార్, సంతోష్, నరసయ్య, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.



అధికారులకో రూలు....

కార్మికులకో రూలా..?

సిఐటియు నాయకులు కంపేటి రాజయ్య

నవతెలంగాణ-కోల్ బెల్ట్:

ఒకే కుటుంబం...ఒకే లక్ష్యం...ఒకే గమ్యం అనే నినాదం పై నడిచే సింగరేణి సంస్థలో అధికారులకో రూలు... అధికారులు అనుభవించే ఫలితానికి కారణమైన కష్టించి భూగర్భ గనిలోకి వెళ్లి బొగ్గు వెలికి తీసే కార్మికులకు ఒక రూలా అని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ (సిఐటియు) రాష్ట్ర నాయకులు కంపేటి రాజయ్య యాజమాన్యాన్ని ప్రశ్నించారు. శుక్రవారం ఏరియా హాస్పిటల్ సందర్శనకి వెళ్లిన ఆయనకు హాస్పిటల్ ఎంట్రన్స్ పోర్టుకోవద్ద పార్కింగ్ సమస్య ఎదురయింది. అంతకుముందే అధికారుల వాహనాలు పార్కింగ్ చేసి ఉన్నా కూడా అక్కడ విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డ్ అక్కడికి వాహనాలపై వచ్చి పార్కింగ్ చేస్తున్న కార్మికులను పైనుండి ఆదేశాలు ఉన్నాయి ఇక్కడ పార్కింగ్ చేయొద్దు అని వారించిన సంఘటన చూసి రాజయ్య సెక్యూరిటీ గార్డులు నిలువరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ లో ఇష్టారీతిన పార్కింగ్ జరుగుతున్నదని, అధికారులు, డాక్టర్ లు ఎక్కడపడితే అక్కడ వారి వాహనాలను నిలుపుకోవచ్చు కానీ, కార్మికుడు చేతకాని పరిస్థితిలో, అత్యవసర పరిస్థితిలో వాళ్ల కుటుంబీకులను తీసుకొని హాస్పిటల్ కి వెళితే పార్కింగ్ చేసుకోవడానికి మాత్రం నిబంధన అడ్డు వస్తాయి, ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. కార్మికులకు అనారోగ్యం వచ్చి హాస్పిటల్ కి వెళ్లిన సందర్భంలో ఓపి చూయించుకొని, టెస్టులు రాస్తే టెస్ట్ ల వద్ద, ఎక్స్ రే రాస్తే ఎక్స్ రే వద్ద క్యూలో నిలబడాల్సిందే కానీ, అధికారులు వస్తే మాత్రం ఎటువంటి నిబంధనలు ఉండవు, పైగా కార్మికులకు ఆయా విభాగాల వద్ద వసతులు కల్పనలో యాజమాన్యం అలసత్వం స్పష్టంగా కనిపిస్తుందని దుయ్యబట్టారు. ఇకనైనా యాజమాన్యం స్పందించి అందరికీ ఒకే న్యాయం, ఒకే పద్ధతి ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ హాస్పిటల్ నిర్వాహణ దష్టి సారించి కార్మికులకు మెరుగైన వైద్యం, వసతులు కల్పించాలని సూచించారు.

గాయపడ్డ గణేష్ ను పరామర్శించిన రాజయ్య

కొన్ని రోజుల క్రితం కేటికే-5వ గని లో జరిగిన ఎస్ డి ఎల్ యాక్సిడెంట్ లో గాయపడ్డ చందా గణేష్ ఫిట్టర్‌ను శుక్రవారం రాజయ్య పరామర్శించారు. ప్రమాదం జరిగిన అనంతరం హైదరాబాద్ లో ఆపరేషన్ చేయించుకుని ప్రస్తుతం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గణేష్ ను పరామర్శించి ధైర్యాన్ని నింపారు.



ప్రజలకు మెరుగైన వైద్య సేవలకు ప్రాముఖ్యత

ఎంపీపీ సూడీ శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాముఖ్యతను ఇస్తోందని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో దారుల రమాదేవికి లక్ష రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును గ్రామ కమిటీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో ఎంపీపీ శ్రీనివాసరెడ్డి పార్టీ మండల అధ్యక్షులు సూరపనేని సాయికుమార్ అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని లబ్ధిదారులందరికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, పధ్విరాజ్ ఉట్ల గోవిందరావుపేట మీడియా కోఆర్డినేటర్, ఎంపీటీసీ లౌడియా రామచందర్, ఎంపీపీ వెలిశాల స్వరూప, మండల ఉపాధ్యక్షులు బి రాజన్న, రామకష్ణ,సీనియర్ నాయకులు తొలి మలిదశ ఉద్యమకారుడు అజ్మీర సురేష్, ఉపాధ్యక్షులు గజ్జి ఎలేందర్, వార్డ్ మెంబర్ డి పూర్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్ సతీష్ రెడ్డి, ఎం వెంకన్న, బి సింహాద్రి, ఆర్ లింగయ్య, బి సంతోష్ మాజీ యూత్ అధ్యక్షులు, కే రాజు, కే సారయ్య, టి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత్ రెడ్డికి డిఎస్పీ పదోన్నతిపై హర్షం

నవతెలంగాణ-మల్హర్‌రావు

సరిగ్గా 25 సంవత్సరాల క్రితం కొయ్యూర్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ విధులు నిర్వహించిన పింగళి ప్రశాంత్ రెడ్డికి ఇటీవల డిఎస్పీగా పదోన్నతి రావడంపై వళ్లెంకుంట మాజీ సర్పంచ్ ఐత తిరుపతి రెడ్డితోపాటు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ప్రశాంత్ రెడ్డి ఎస్ఐగా ఉన్న రోజుల్లో మండలంలోని మారుమూల గ్రామాల్లో ప్రజలకు ఒక పోలీస్ అధికారిగానే కాకుండా ఒక కుటుంబ సభ్యునిగా మన్ననలు పొందుతూ అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించేవారన్నారు. నిరుపేద విద్యార్థులకు విద్యను అందించాలనే సంకల్పంతో గొర్రె మల్లయ్య పల్లిలో సొంత డబ్బులతో పాఠశాల నిర్వహించునట్లుగా గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని నిస్వార్థంగా సేవలందినట్లు తెలిపారు.

కోటగుళ్ళలో ఎస్ఐ దంపతుల పూజలు

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శుక్రవారం గణపురం ఎస్ఐ మ్యాక అభినవ్ రవళిక దంపతులు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. వారి కుమారుడు రక్షిత్ వీర్ జన్మదినాన్ని పురస్కరించుకొని గోశాల గోమాతలకు పండ్లను అందజేశారు. పూజా కార్యక్రమాలు అనంతరం అర్చకులు ముసునూరు నరేష్

అంతర్జాల క్విజ్ కార్యక్రమంలో యువత పాల్గొనాలి

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతా క్రాంతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాజీవ్ గాంధీ అంతర్జాల క్విజ్ పోటీలలో యువత అధిక సంఖ్యలో పాల్గొని బహుమతులు కైవసం చేసుకోవాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని చల్వాయి గ్రామంలో ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో యువకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతాక్రాతి మాట్లాడుతూ ప్రియాంక గాంధీ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్పూర్తిగా తెలంగాణ రాష్ట్రంలో యువత మేధస్సును వెలికితీయడానికి 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల యువతకు రాజీవ్ గాంధీ అంతర్జాల క్విజ్ పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ క్విజ్ కార్యక్రమంలో పాల్గొనడానికి జూలై నెల ఒకటవ తారీకు వరకు మీ మొబైల్ నెంబర్ నుండి 7661899899 నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వగా, ఫోనుకు ఒక లింక్ వస్తుందని, లింకును క్లిక్ చేసి వివరాలు నమోదు చేయాలన్నారు. తద్వారా రిఫరల్ ఐడి 1129 ఎంటర్ చేయాలని అన్నారు. మండలంలో మూడు వేలకు తగ్గకుండా యువతను క్విజ్ కార్యక్రమంలో పాల్గొనేలా యూత్ కాంగ్రెస్ నాయకులు పని చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే యువతకు భవిత ఉంటుందని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఉత్తీర్ణత సాధించిన మొదటి మహిళకు ఎలక్ట్రిక్ స్కూటీ, మొదటి 40 మందికి ల్యాప్ ట్యాప్‌లు, స్మార్ట్ ఫోన్లు, ట్యాబులు, స్మార్ట్ వాచులు, పవర్ బ్యాంకులు, తదితర బహుమతులు గెలుచుకునే అవకాశం ఉన్నందున యువతను అధిక సంఖ్యలో చేర్పించాల్సిన బాధ్యత యూత్ నాయకులదే అని అన్నారు. కాబట్టి యువత కూడా రాజీవ్ గాంధీ అంతర్జాల క్విజ్ పరీక్షలో పాల్గొని సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువతకు పిలుపనిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వేల్పుగొండ పూర్ణ, యూత్ నాయకులు చాపల కిషన్ రెడ్డి, పొన్నం సాయి, సతీష్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ అకాడమీకి ఎంపికైన ఇన్ఫాంట్ విద్యార్థి

నవతెలంగాణ-కాశిబుగ్గ



నగరంలోని 14వ డివిజన్ పరిధి రెడ్డిపాలెంలోని ఇన్ఫాంట్ జీసస్ కాన్వెంట్ హైస్కూల్ కు చెందిన పదవ తరగతి విద్యార్థి కె.అక్షిత్ వాలీబాల్ అకా డమీకి ఎంపికయ్యారు. ఈసందర్భంగా శుక్రవారం అక్షిత్ కు పాఠశాల ప్రిన్సిపాల్ కపా మరియా పుష్పగుచ్ఛం అందించి, అభినందనలు తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ కపా మరియా మాట్లాడుతూ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు సిరిసిల్ల పట్టణంలో నిర్వహిస్తున్న వాలీబాల్ అకాడమీలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థి ప్రవేశం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తమ పాఠశాలలో విద్యతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కాగా విద్యార్థి అక్షిత్ ను అభినందించిన వారిలో పీఈటి లు, ఉపాధ్యాయులు ఉన్నారు.

రైతుల రుణమాఫీకి మోక్షం ఎప్పుడో

తెలంగాణ రైతు సంఘం అధ్యక్షుడు కిషన్ రావు

నవతెలంగాణ-నడికూడ



రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ ఎప్పుడు చేస్తుందోనని రైతులు ఎదురుచూస్తున్నారని తెలంగాణ బీసీ సంఘం రైతు విభాగం అధ్యక్షులు వరికెల కిషన్ రావు అన్నారు. ప్రభుత్వం మూడు సార్లు అసెంబ్లీలో ప్రకటించినా నిధులు మాత్రం కేటా యించకపోవడంతో రైతులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. ఒకేసారి రైతులకు బ్యాంకులో అప్పు ప్రభుత్వ ఖాతాలో వేయించుకొని రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని తెలంగాణ బీసీ సంఘం రైతు విభాగం అధ్యక్షులు వరికేల కిషన్ రావు ప్రభుత్వాన్ని కోరారు.

తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు సముచిత స్థానం

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్

నవతెలంగాణ-హన్మకొండ



తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు సముచిత స్థానం కల్పిస్తున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 37 ఎడిషన్ ఒలంపిక్ డే రన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒకవైపు సంక్షేమం మరొకవైపు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు క్రీడలకు సముచిత స్థానాన్ని కల్పించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో స్టేడియం లను ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్ దేనని కొనియాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జెఎన్ఎస్ స్టేడియంను ఒక స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దడం కోసం తన వంతు కషి చేస్తానన్నారు. ఒలంపిక్ డే రన్ లో పాల్గొన్న క్రీడాకారులను అభినందిస్తున్నానన్నారు. క్రీడాకారులకు ఎల వేళలా అందుబాటులో ఉంటూ క్రీడలను క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తానన్నారు. కార్యక్రమనంతరం అంతర్జాతీయ హ్యాండ్ బాల్ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, వరద రాజేశ్వరరావు, గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, డీవైఎస్ఓ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి ఎం.చుక్కయ్య

నవతెలంగాణ-ఐనవోలు



అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు కట్టించి పంపిణీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.చుక్కయ్య ప్రభుత్వాన్ని శుక్రవారం ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఇల్లు లేని పేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ కట్టివ్వాలని ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద రూ.పది లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి కింద రూ. 5 లక్షలు, ప్రభుత్వ భూములు ప్రజలకు పంచాలన్నారు. కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేసి పేదలకు పెంచాలని, వత్తిదారులకు భీమా పథకం చేయాలని పెద్ద నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎం.చుక్కయ్య మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కబ్జాదారులు దర్జాగా ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ సాగు భూముల వాడుకుంటుందని జిల్లా అధికారులు ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంచకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. మార్చి, ఏప్రిల్ నెలలో కురిసిన వడగండ్ల వానకు పంట తీవ్రంగా నష్టపోయినరైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ.పది వేలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిందని, తీవ్రస్థాయిలో ప్రభుత్వంపై మండిపడ్డారు. ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

సమస్యలు పరిష్కరించకుంటే కలెక్టరేట్‌ను దిగ్బంధిస్తాం

జిల్లా కన్వీనర్ చేతి వత్తిదారుల సమన్వయ కమిటీ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని జులై 3న దిగ్బంధిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇండ్లు లేని పేదలు గుడిసెలు వేసుకుని అనేక ఇబ్బందులు పడుతుంటే వారికి పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్వహించాల్సిన ప్రభుత్వం కాలయాపన చేస్తుందని లింగయ్య అన్నారు. వత్తిదారులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఈ నెల 6న బీసీ వత్తి కులాలకు లక్ష రుణాలు ఇస్తామని కేవలం 13 రోజులు మాత్రమే గడువు విధించి దీనికోసం కులం, ఆదాయ సర్టిఫికెట్లు సబ్మిట్ చేయాలని చెప్పింది. మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనంలో ఉంటున్నాయి. వెంటనే ప్రభుత్వం సొంత భవనాలు నిర్మించాలని ఎంపీడీవో కార్యాలయాన్ని మండల కేంద్రానికి తరలించాలని డిమాండ్ చేశారు.అనంతరం స్థానిక తహసీల్దార్ రాజేష్ కుమార్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల మండల అధ్యక్ష, కార్యదర్శులు మడిగ నాగరాజు, మహేందర్ రామ్ కుమార్, శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాదాసి మాణిక్యం, ఏసుబు, పోచమ్మ, గోపాలరావు, సజన, ప్రమీల, రాధిక, ఎల్లమ్మ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



గృహలక్ష్మి పథకం క్రింద రూ.పది లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలి

జులై 3న కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ-కాజీపేట

అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, గహలక్ష్మి పథకం కింద ఇంటి నిర్మాణాలకు పది లక్షల రూపాయలు అందించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ అన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం కాజీపేట తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేయడం జరిగింది. పేదలకు పట్టాలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలని, ప్రభుత్వాల మొండి వైఖరి నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడిచినా పేదలకు ఇండ్ల స్థలాలను, ఇండ్లను కట్టించడంలో విఫలమయ్యాయన్నారు. . పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు ఇవ్వడంలో వైఫల్యం చెందారన్నారు. పేదల ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.పది లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు తక్షణమే ఇవ్వాలని, గహలక్ష్మి పథకం కింద పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్లు ఇండ్ల స్థలాల కొరకు జూలై 3వ తేదీన జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామన్నారు. అనంతరం డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, చేతివత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా నాయకులు తొట్లె మల్లేశం మాట్లాడుతూ 58 జీవో ప్రకారంపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని నివాసముంటున్న పేదల పట్ల నిర్బంధాన్ని ఆపాలన్నారు. అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్, క్షౌరవత్తిదారుల జిల్లా కార్యదర్శి జంపాల రమేష్, చిలుక జంపన్న, చిట్యాల విజయ్ కుమార్, శ్వేతా, కరుణాకర్, చామంతి తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ తహసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల ధర్నా

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వాంకుడోత్ వీరన్న అధ్యక్షత వహించగా సీఐటీయూ, కేవీపీఎస్, గిరిజన సంఘం, మత్స్య కార్మిక సంఘం ఐద్వా, వడ్డెర వత్తి సంఘం రజక సంఘాలు, జిల్లా నాయకత్వం పాల్గొన్నారు. ఈ యొక్క ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న ప్రతి కుటుంబానికి 58 జీవో ప్రకారం పట్టాలిచ్చి రాష్ట్ర ప్రభుత్వం రూ.ఐదున్నర లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 10 లక్షల ఆర్థిక సహకారంతో పక్క గహం నిర్మించి ఇవ్వాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందన్నారు. అలాగే గత తొమ్మిది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలని ఇప్పటికీ పేద ప్రజల అభివృద్ధి కి అమలు అయ్యే విధంగా చేయ లేదని కనీసం పేదలు జీవించ డానికి కూడు గుడ్డ నీడ కావాలి అనే లక్ష్యాన్ని నెరవేర్చకుండా పేదలకు అసౌకర్యంగా ఉన్న పరిపాలనను కొనసాగిస్తున్నారని అనేక రకాలుగా 9 సంవత్సరాల కాలంలో కరోనా సమయంలో ప్రజల యొక్క జీవన పరిస్థితి బాగాలేక అనేక మంది పేద ప్రజలు ఆర్థికంగా కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్న ప్రజలపై జీఎస్టీ పేరుతో పన్నుల భారం, నిత్యం సరుకుల ధరల గ్యాస్ పెంపు ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని ప్రైవేట్ పరం చేస్తూ సంవత్సరంలో రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని డిజిటల్ ఇండియా పేరుతో మనుషులం మనుషుల మధ్య తారతమ్య భేదాలు కులాలు, మతాలుగా ప్రజల్ని ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ ఉన్నత మా రాజులకు అనుకూలమైన పరిపాలన కొనసాగిస్తుందన్నారు. రాష్ట్రంలో నీళ్ల, నిధులు నియామకాల పేరుతో తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చక పోగా అనేక రకాల సంక్షేమ పథకాల పేరుతో కాలం గడుపుతుందని రాష్ట్ర ప్రభుత్వం కనీస పేద వాడి కోసం కట్టిన డబుల్ బెడ్ రూములు ఇండ్లు ఇవ్వకపోగా ఉప ఎన్నికల సందర్భంగా దళిత బంధు, గిరిజన బంధు, బీసీ రుణాల పేరుతో ప్రజలను క్షేత్రస్థాయిలో తమ యొక్క జీవన అభివృద్ధిపై దష్టి సారించకుండా కోట్ల రూపాయల అప్పు తీసుకొచ్చి అభివృద్ధి పేరుతో కాంట్రాక్టు పనులతో తమ యొక్క సొంత పార్టీల నాయకుల జేబులు నింపుతుందని, రాష్ట్ర ప్రభుత్వం కనీసం 30, 40 సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని పక్క గహాలు నిర్మించుకొని ఉన్నా, ఇప్పటికీ కనీసం గ్రేటర్ వరంగల్ లాంటి ప్రాంతాలలో మంచినీటి, కరెంటు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించలేని పరిస్థితులలో పరిపాలన అధికారుల వైఫల్యం కనబడుతుందన్నారు. సంవత్సర కాలం నుండి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలు అక్కడనే నివసిస్తున్న ఎలా ఖాళీ చేయించాలని గుడిసెలపై అక్కడక్కడ రెవెన్యూ అధికారులతో బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ జీవో 58 జీవో ప్రకారం 125 గజాల స్థలంలోపు ఉన్న ప్రతి పేదవాడికి ప్రభుత్వ భూమి ఎలాంటిదైనా పట్టా ఇచ్చి పక్క గహాలు నిర్మించుకొని ఉండే విధంగా ప్రభుత్వ యంత్రాంగం, పాలకవర్గాలు దష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క ధర్నా కార్యక్రమంలో ప్రజాసంఘాల జిల్లా కార్యదర్శులు, అధ్యక్షులు గొడుగు వెంకట్, నిమ్మల విజేందర్ కేవీపీఎస్ నార్త్ మండల కార్యదర్శి , గాదె రమేష్, గిరిజన సంఘం జగన్, రమేష్ సీఐటీయూ వెస్ట్ మండల కార్యదర్శి కుక్క ముడి రవీందర్, జిల్లా నాయకులు ఆలకుంట యాకయ్య, వల్లపు రాజు, జడ రమేష్, బొంత కొమురెల్లి. మల్లయ్య,, వల్లపు లింగమూర్తి, భాస్కర్, సారంగపాణి, సతీష్,, చందర్, కుమారస్వామి, నవ్య, భారతి, శారద, ప్రసన్న, కల్పన, రాధా, శ్రీమాత, తదితరులు పాల్గొన్నారు.



పేద ప్రజలకు అండగా సీపీఐ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



పేద ప్రజలకు అండగా సీపీఐ పార్టీ ఉంటుందని భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల సమావేశం కామ్రేడ్ మర్రి శ్రీనివాస్ అధ్యక్షతన మండల కేంద్రంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ఎక్స్ ఎమ్మెల్యే సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద బడుగు బలహీన వర్గాలకు ఎర్రజెండా నే అండ అని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ సమస్యలపై పూర్తి అవగాహన ఎవరికి ఉందో ప్రజలు గ్రహించాలని, ఈరోజు ఎలక్షన్ల సమయం రాగానే రకరకాల పార్టీలు కొత్త బిచ్చగాడిలా రోజుకో వేషం వేసి ప్రజల్ని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డాయని ఎద్దేవా చేశారు. కానీ ఎలక్షన్ లు ఉన్న లేకున్నా, నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మాత్రమేనన్నారు. అదేవిధంగా కేంద్రంలో బిజెపి రెండో సారి అధికారంలోకి వచ్చాక దేశాన్ని పూర్తిగా విచ్ఛిన్నం చేసి, ప్రజా సంస్థలను ఎల్ఐసి, బీఎస్ఎన్ఎల్, ఎయిర్ ఇండియా, ఇలా రకరకాల సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అంటగట్టి, ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేవలం ఆదాని సంరక్షణ కోసమే బిజెపి పాటుపడుతున్నదని స్పష్టంగా అర్థమవుతుందని, దానితోపాటు దేశంలో మెజారిటీగా ఉన్న హిందువులను పక్కదారి పట్టించి హిందూ ప్రజలకు, హిందూ దేవుళ్లకు బిజెపికి పేటెంట్ రైట్స్ ఉన్నట్టు భావోద్వేగాలు రెచ్చగొట్టి, రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మేధావులు అర్థం చేసుకోవాలని, గత ప్రభుత్వంలో రూ.450 ఉన్న గ్యాస్ సిలిండర్ ని బిజెపి వచ్చిన తర్వాత రూ.1250 కి పెంచి నిత్యవసర వస్తువుల ధరలను ఆకాశానికి అంటించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల నడ్డి విరుస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా ఓడించాలని పిలుపునిచ్చారు. బిజెపి మూఢవిశ్వాసాలు, చేతగాని పాలన, ప్రజావ్యతిరేక విధానాల వల్ల అభివద్ధి చెందాల్సిన దేశం తిరోగమనం వైపు వెళుతుందని దేశ అభివద్ధికి ఆటంకంగా మారేది బిజెపి ప్రభుత్వమని దీన్ని ప్రజలు గమనించి తగిన బుద్ధి చెప్పాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదరి శ్రీ నివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్కతుర్తి మండల కార్యదర్శి ఊట్కూరు రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కార్య లక్ష్మణ్ , జిల్లా సమితి సభ్యులు కామెర వెంకటరమణ, మంచాల రమాదేవి, కొంగల రామచందర్ రెడ్డి, భాషబోయిన సంతోష్‌లు పాల్గొన్నారు.

వరంగల్ నగర జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనలో కీలక అడుగు

నవతెలంగాణ-హనుమకొండ



ఎన్నాళ్ల గానో ఎదురుచూస్తున్న వరంగల్ నగర జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన ప్రక్రియ ఒక అడుగు ముందేసింది. విభేదాల కారణంగా ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం జరుగుతోందనే అభిప్రాయానికి తెరపడింది. హనుమకొండ హరిత హోటల్ వేదికగా శుక్రవారం మూడు యూనియన్ల బాధ్యులు, సీనియర్ జర్నలిస్టులు సమావేశమై ఏకగ్రీవంగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 17న రాష్ట్ర మంత్రి కేటీఆర్ తన వరంగల్ పర్యటనలో వరంగల్ నగర జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై సానుకూలంగా స్పందించిన విషయం విధితమే. సీనియర్ జర్నలిస్టులతో చర్చించిన మీదట ప్రస్తుతం ఉన్న కాకతీయ, ఏకశిల హౌసింగ్ సొసైటీలకు హెడ్ ఆన్ అకౌంట్ నెంబర్లను కేటాయించడానికి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అలాగే వరంగల్ నగరంలో ఏ సొసైటీలో సభ్యత్వం లేని జర్నలిస్టులు ఎంత మంది ఉన్నారో తేల్చి, వారి తాజా జాబితాను తయారు చేసే బాధ్యతను మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణకు అప్పగించారు.ఈ క్రమంలో అల్లం నారాయణ సూచనల మేరకు శుక్రవారం హరిత హోటల్‌లో బీఆర్ లెనిన్ నేతత్వంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో టీయూడబ్ల్యూజే (హెచ్ 143), టీయూడబ్ల్యూజే (ఐజేయూ), టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ల బాధ్యులు, కాకతీయ, ఏకశిల హౌసింగ్ సొసైటీల బాధ్యులు, పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు. దాదాపు మూడు గంటల పాటు సుహద్భావ వాతావరణంలో చర్చించిన మీదట సొసైటీల్లో ఉన్న జర్నలిస్టులతో పాటు, సొసైటీల్లో లేని జర్నలిస్టులకు సత్వరమే ఇళ్ల స్థలాల కేటాయింపు జరిగేలా ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయించడం జరిగింది.

ఏకగ్రీవంగా తీసుకున్న నిర్ణయాలు ఇవే..

. ఇప్పటివరకు ఏ సొసైటీలోనూ సభ్యత్వం లేని వరంగల్ నగర జర్నలిస్టుల నుంచి ఏకశిల హౌసింగ్ సొసైటీ ఫేజ్-2 పేరుతో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది.. ఇప్పటివరకు ఏ సొసైటీలోనూ సభ్యత్వం లేని జర్నలిస్టుల నుంచి దరఖాస్తుల స్వీకరణ, అర్హుల గుర్తింపు, ప్రభుత్వానికి జాబితా సమర్పించడం కోసం ఒక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో టీయూడబ్ల్యూజే (హెచ్ 143), టీయూడబ్ల్యూజే (ఐజేయూ), టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ల తరపున ఆరుగురు, ప్రెస్‌క్లబ్ కమిటీ తరపున ఇద్దరు, ఏకశిల సొసైటీ నుంచి ముగ్గురు, డెస్క్ జర్నలిస్టుల తరపున ఒకరు, చిన్న పత్రికల తరపున ఒకరు, ఫొటో జర్నలిస్టుల తరపున ఒకరు, వీడియో జర్నలిస్టుల తరపున ఒకరు.. మొత్తం 15 మంది సభ్యులుగా ఉంటారు.. ఈ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో వివిధ వర్గాల జర్నలిస్టులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి నూతన జాబితా తయారు చేయడం జరుగుతుంది.. దరఖాస్తుల స్వీకరణ, అర్హుల ఎంపిక, జాబితా తయారీకి సంబంధించి విధి విధానాలను స్టీరింగ్ కమిటీ రూపొందిస్తుంది.. ఇప్పటివరకు ఏ సొసైటీలోనూ సభ్యత్వం లేని జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు త్వరలోనే నోటిఫికేషన్ జారీచేయడం జరుగుతుంది.. తదుపరి కార్యాచరణ కోసం ఈ నెల 25న హరిత హోటల్‌లో స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరుగుతుంది.పై నిర్ణయాలను ఈ సమావేశంలో పాల్గొన్న అందరు జర్నలిస్టు నాయకులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈసమావేశంలో టి యు డబ్ల్యూ జే 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్, టి యు డబ్ల్యూ జే143 జిల్లా అధ్యక్షులు మస్కపురి సుధాకర్, ప్రధాన కార్యదర్శి నాయకపు సుభాష్, టి యు డబ్ల్యూ జే ఐజేయు జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, ఏకశిలా జర్నలిస్టు హౌజింగ్ సోసైటీ అధ్యక్షుడు పిన్న శివకుమార్, టి యు డబ్ల్యూ జే 143 వరంగల్ జిల్లా అధ్యక్షులు మెండు రవీందర్, ప్రధాన కార్యదర్శి గుల్లపెల్లి ఉమేందర్ గౌడ్, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు గౌడ్, టి యు డబ్ల్యూ జే ఐ జే యు వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎస్.రాంచందర్, డెస్క్ జర్నలిస్ట్ స్టేట్ కన్వీనర్ ఎస్.శంకర్‌రావు, ఏకశిలా హౌజింగ్ సోసైటీ సలహాదారుడు కక్కెర్ల అనిల్‌కుమార్ గౌడ్, టి యు డబ్ల్యూ జే ఐ జే యు రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు, టియుడబ్ల్యూ జేఐజేయు వరంగల్ జిల్లా అధ్యక్షులు మట్టా దుర్గా ప్రసాద్, కాకతీయ హౌజింగ్ సోసైటీ అధ్యక్ష కార్యదర్శులు ఎం.రాజేంద్రప్రసాద్, సోమనర్సయ్యలు పాల్గొన్నారు.

కత్తెరశాల లక్ష్మీకాంత్ తో ప్రాణభయం ఉంది

రిటైర్డ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ జనార్దన్ రావు

నవతెలంగాణ-వరంగల్



కత్తెరశాల లక్ష్మీకాంత్ తో ప్రాణభయం ఉన్నదని బాధితుడు రిటైర్డ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ జనార్దన్ రావు అన్నారు. మహానగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట శుక్రవారం విలేకరుల సమక్షంలో మాట్లాడారు. తనకు మూడు ప్లాట్లు అమ్మి అందులో ఒక డాక్యుమెంట్ సరియైనది అమ్మి మిగతా మూడు డాక్యుమెంట్లు తప్పుడు డాక్యుమెంట్లను అమ్మాడు. రిజిస్ట్రేషన్ అయిన తర్వాత భూమి చూపెట్టమని వెళ్తే ఆ భూమిలో వేరే వాళ్ళు బిల్లింగ్ కన్స్ట్రక్షన్ చేసుకున్నారు. ఇదేంటని కత్తెరశాల లక్ష్మి కాంత్ నిలదీయగా వేరే దగ్గర స్థలాన్ని చూపెడతా అని దాటవేశాడు. చాలా ఏళ్ల నుండి కాళ్లు అరిగేలా తిరిగిన కనీసం తమకు న్యాయం జరగడం లేదు. భూమి చూపెట్టమని వెళ్తే మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని తద్వారా కత్తెరశాల లక్ష్మి కాంత్ తో ప్రాణభయం ఉన్నదని తెలిపారు. అదేవిధంగా బాధితుడు సంతోష్ మాట్లాడుతూ తనను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు అతని పైన గతంలో హన్మకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినా, ఆ కేసు కాంప్రమైజ్ కావాలి లేకుంటే ఇబ్బందులు తప్పవంటూ భయ భ్రాంతులకు గురిచేస్తున్నాడు. లక్ష్మీకాంత్ పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో బాధితులు తదితరులు పాల్గొన్నారు.

'గీతం'లో నాలుగేండ్ల డిగ్రీ, మేనేజ్‌మెంట్ కోర్సులతో ఉపాధి

'డాక్టర్ సి.ఉదయ్‌కుమార్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

జాతీయ విద్యావిధానంలో భాగంగా గీతం డీమ్డ్ యూనివర్సిటీలో ఈ విద్యాసంవత్సరం నుండి నాలుగేండ్ల డిగ్రీ (హానర్స్) కోర్సులను ప్రవేశపెట్టామని ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతుందని యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ సి. ఉదయ్‌కుమార్ తెలిపారు. గురువారం హన్మకొండలోని సుప్రభ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభ, సృజనాత్మకతను వెలికితీసి వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ఈ నూతన విద్యావిధానం ఉపకరిస్తుందన్నారు. ఈ నాలుగేళ్ల కోర్సులో విద్యార్థులకు క్లిష్టమైన సమస్య పరిష్కారం, విమర్శనాత్మక ఆలోచన, భావ ప్రకటన (కమ్యూనికేషన్) నైపుణ్యాలతోపాటుగా కళలు (ఆర్ట్స్), మానవీయ శాస్త్రాలు (హ్యూమానిటీస్), మేనేజ్‌మెంట్, సైన్స్‌లలో అంతర్ విభాగ పాఠ్యాంశాలను మేజర్, మైనర్లుగా అభ్యసించే అవకాశముందన్నారు. నాలుగేండ్ల డిగ్రీ కోర్సులను బిఎ, బిఎస్సీ, బిబిఎలో ప్రవేశపెడుతున్నామన్నారు. మేజర్, మైనర్ అంతర్ విభాగాలలో విద్యార్థులు తమ అభిరుచికనుగుణంగా కోర్సులను మార్చుకునే అవకాశం ఈ నూతన విద్యావిధానంలో వుందన్నారు. సరళీకృత విద్యా విధానంలో (లిబరల్ ఎడ్యుకేషన్ పాలసీ) భాగంగా మొదటి సెమిస్టర్ తరువాత రెండో సెమిస్టర్ ప్రారంభంలో విద్యార్థులు కావాలనుకుంటే మూడింటిలో ఒకదాని నుంచి మరో కోర్సుకు మారవచ్చాన్నారు. బీఏలో ప్రవేశం పొందినవారు అందులో నుంచి ఎక్కువ పాఠ్యాంశాలతో (60 క్రెడిట్లు) పాటు కొన్ని పాఠ్యాంశాలను (24 క్రెడిట్లు), బీబీఏ లేదా బీఎస్సీ నుంచి కూడా తీసుకోవచ్చని చెప్పారు. దేశంలోని 19 కేంద్రీయ విశ్వవిద్యాలయాలతో సహా 105 వర్సిటీలు ఈ నాలుగేళ్ల డిగ్రీ కోర్సులను 2023-24 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నాయని, అందులో గీతం కూడా ఒకటన్నారు.

గీతం హైద్రాబాద్, విశాఖపట్నం, హైద్రాబాద్, బెంగుళూరు ప్రాంగణాలలో ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, ఆర్కి టెక్చర్, బీ-ఆప్టోమెట్రీ, పబ్లిక్ పాలసీ, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, లా, మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ, పారామెడికల్ వంటి వృత్తి విద్యా కోర్సులను నిర్వహిస్తుందన్నారు.

మేనేజ్‌మెంట్ కోర్సులతో ఉపాధి అవకాశాలు : ప్రొఫెసర్ క్రిష్ణ మోహన్

ఇంజనీరింగ్, మెడికల్ సీట్లు రాని విద్యార్థులు ఏం చేయాలనే ఆందోళన అవసరం లేదని 'గీతం' డీమ్డ్ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ కోర్సులనందిస్తుందని, ఇది సదావకాశమని యూనివర్సిటీ ఫ్యాకల్టీ ప్రొఫెసర్ డాక్టర్ క్రిష్ణ మోహన్ తెలిపారు. నూతన విద్యావిధానంలో మేనేజ్‌మెంట్ కోర్సులు చదవుకునే అవకాశముందన్నారు. బి.కాం చేస్తూనే ఏసిసి కోర్సు 7 సబ్జెక్టులతో పూర్తి చేయవచ్చన్నారు. 'గీతం'లో పిల్లల్ని క్లాసురూమ్‌లకే పరిమితం చేయమని, లైవ్ ప్రాజెక్టులు ఇవ్వడంతోపాటు ఇండస్ట్రీలను సందర్శించేలా కార్యక్రమాలు రూపొందించామన్నారు. ఫ్యాకల్టీని కూడా నిరంతరం పునశ్చరణ కార్యక్రమాలు నిర్వహిస్తూ అప్‌గ్రేడ్ చేస్తామన్నారు.

ఉపకార వేతనాలతో ప్రోత్సాహం : కె. శివకుమార్

'గీతం'లో ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆకర్షణీయమైన ఉపకార వేతనాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని అడ్మిషన్స్ హెడ్ కె. శివకుమార్ తెలిపారు. గత ఏడాది రూ.23 కోట్ల స్కాలర్‌షిప్స్ ఇచ్చామన్నారు. ఈ ఏడాది రూ.30 కోట్ల ఉపకారవేతనాలు ఇవ్వడానికి నిర్ణయించామన్నారు. 'గీతం'లో ఇప్పటికే అడ్మిషన్స్ ప్రారంభమయ్యాయన్నారు. ప్రతి రెండో ఆదివారం 'గీతం' 'గాట్' ప్రవేశపరీక్షను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రవేశపరీక్షలో వచ్చిన మార్కులను బట్టి ఉపకార వేతనాలను నిర్ణయిస్తామన్నారు. రూ. 12 లక్షలలోపు ఆదాయం కలిగిన వారి పిల్లలకు నీడ్ బేస్డ్ ఉపకార వేతనాలను అందిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు మా క్యాంపస్‌లో గతంలో విద్యనభ్యసించి వుంటే వారికి 10 శాతం ఉపకార వేతనాలనిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు.

శివ బార్ అండ్ రెస్టారెంట్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన శివ బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు జి.శ్రీనివాస్, రమేష్, మిగతా పార్టనర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన బార్ అండ్ రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా శివ బార్ అండ్ రెస్టారెంట్ మా దగ్గర ఫ్యామిలీ రెస్టారెంట్ కూడా కలదన్నారు. మా బార్ లో ముఖ్యంగా నాణ్యమైన మందు, వెరైటీ ఫుడ్ ఐటమ్స్ కలవని నిర్వాహకులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కస్టమర్లు, కాలనీవాసులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



SHRIRAM Commercial Vehicle Finance

వాహనముల బహిరంగ వేలం ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీన పరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించనైనది.

S.No	VEHICLE NO	Customer Name	MAKE & MODEL	YEAR
1	TS12UB 7496	SATHESH DHORNALA	G M TAVERA -P	2014
2	AP05BW 0699	RAVI GAJJELA	SWIFT VDI DIESEL 5 SEATER	2011
3	TS13UB1098	YAKUB SHEK	TATA ACE SUPER	2013

AUCTION DATE : 24-06-2023

VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL

గమనిక : ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును

SHRIRAM FINANCE LIMITED

H.No :4-316,4-317,4-318, Ground Floor, Opp : Fire Station, Parkal, Warangl District Cell : 9949444273, 9989766426

SBI **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

రిటైల్ అసెట్స్ & స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైసెస్ సిటి క్రెడిట్ సెంటర్, జె.పి.యన్.రోడ్డు, వరంగల్-506015. ☎ 0870-2424709, 2424705, 2424707

స్వాధీనత ప్రకటన (లాంఛనముగా)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)

A/C No. 38178786486

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ యడ్ల సత్యనారాయణరెడ్డి, తండ్రి: యాకూబ్ రెడ్డి, & శ్రీమతి యడ్ల సునీత, భర్త: సత్యనారాయణరెడ్డి,** ఇంటి నెం. 2-6-1375, తరుణి మాన్షన్, భవానీనగర్, హన్మకొండ-506001.వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **ది.12.04.2023 తేదీనాటికి రూ.21,96,126/-** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల తొంభై ఆరు వేల నూట ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) మరియు పైన పేర్కొన్న మొత్తంతో కలిపి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారము భవిష్యవడ్డీ, ఆకస్మిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ॥ సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.12-04-2023 న డిమాండ్ నోటీసు జారీచేయబడినది.**

ఋణగ్రహీత డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత మొత్తం బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు నోటీసు ఇచ్చి, ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **ది.19-06-2023న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత తీసుకోవడమైనదని** ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయిసొమ్ము **ది.12.04.2023 తేదీనాటికి రూ.21,96,126/-** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల తొంభై ఆరు వేల నూట ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) **మరియు వడ్డీ మొ॥నవి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జీకి లోబడి** ఉండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8) నిబంధనల ననుసరించి సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొనుటకు తగిన సమయం లభిస్తుందని ఋణగ్రహీతలకు విన్నవించటమైనది.

తనఖాపుంచిన స్థిరాస్తి యొక్క షెడ్యూలు

వరంగల్ అర్బన్, GWMC వరంగల్ జిల్లా మరియు సబ్ రిజిస్ట్రార్, హన్మకొండ, భవానీనగర్ నందు 770.46 చ॥గ॥ విస్తీర్ణముగల మొత్తం ప్లాట్‌లో "తరుణి మాన్షన్" పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తులో రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 5412/2019 ద్వారా **శ్రీ యడ్ల సత్యనారాయణరెడ్డి, తండ్రి: యాకూబ్ రెడ్డి, & శ్రీమతి యడ్ల సునీత, భర్త: సత్యనారాయణరెడ్డి** పేరునగల కామన్ ఏరియాతో కలుపుకొని 1140.00 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.102 మరియు మొత్తం స్థలములో అవిభాజ్యపు భాగమైన 50.00 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలముతో సహా యావదాస్తి. **ఫ్లాట్‌నకు హద్దులు: తూర్పు:** మెట్లు మరియు డక్ట్; **పడమర:** లిఫ్ట్ మరియు డక్ట్; **ఉత్తరం:** ఉమ్మడి వరండా; **దక్షిణం:** శూన్యాకాశము. **అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు:** పి.జోగారెడ్డి యొక్క హెచ్.నెం.2-6-1374; **పడమర:** రామ్ గోపాల్‌రెడ్డి యొక్క హెచ్.నెం.2-6-1374; **ఉత్తరం:** రోడ్డు; **దక్షిణం:** రోడ్డు.

తేది : 19-06-2023
ప్రదేశం : వరంగల్

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సింధు ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ లోని ఎస్ఎస్ఎంటిహెచ్ ఫంక్షన్ హాల్‌లో గుమ్మడివెల్లి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దండిగ సత్యనారాయణ కూతురు చి సింధు నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరై సిరిని ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపాల్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్,ఉపసర్పంచ్ రవి, సందిప్ ,మహేష్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ సహాయం



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన కోతి అంజమ్మ ఇటీవలే మతి చెందడంతో శుక్రవారం ఈరవెన్ను గ్రామంలో వలు సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మతురాలి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేశారు. ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలతో పాటు సహాయాలను గ్రామస్తులు కొని ఆడారు. ఈ కార్యక్రమంలో బిర్రు సోమేశ్వర్, ముస్కు కేశవరామ్, ఏదునూరి మదర్, తోడుసు మల్లేష్, జక్కుల రాజు, అనంతుల పురుషోత్తం, యార రాజు, బిర్రు వెంకటేశ్వర్లు, అనుముల మహేందర్ పాల్గొన్నారు.



బీసీ బందు ప్రకటించాలి : ప్రజాసంఘాలు

నవతెలంగాణ పాలకుర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బందు ప్రకటించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమ సత్యం డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ జనాభాలో 50శాతం పైగా ఉన్న బీసీల అందరికీ బీసీ బందు 10 లక్షలు ప్రకటించి అమలు చేయాలని వారన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి కూడ దేశంలో అత్యధిక జనాభా కలిగిన బిసి ల కు పార్లమెంటరీ విధానంలో గాని మరి ఏ ఇతర రంగాల్లో కూడా తగిన ప్రాధాన్యత లభించలేదని వారు పేర్కొన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ అయినను ఇంతవరకు తక్కువ జనాభా కలిగిన వారికి ఇచ్చిన ప్రాధాన్యత బీసీలకు ఇవ్వకపోవడం శోచనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కూడా తొలి, మలి ఉద్యమాలలో కూడా అమరులైన వారి సంఖ్యలో బీసీల సంఖ్య ఎక్కువ ఉంటుంది. 50 ఏళ్ల కల సహకారమై తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడ బీసీ కులాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం ఆశ్చర్యకరమన్నారు. మన రాష్ట్రం ధనిక రాష్ట్రమని చెబుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అర్హులైన బీసీల అందరినీ గుర్తించి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికలలో బీసీ కులాల సత్తాను చాటి తగిన తీర్పుని ఇస్తారని వారు హెచ్చరించారు.



నిరుపేద కుటుంబానికి ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ - నర్మెట్ట

.జనగామ నియోజకవర్గం నర్మెట్ట మండలం కేంద్ర నిరుపేద మున్నూరు కాపుసామాజిక వర్గానికి చెందిన దన్నారపు రాజేష్ మురళి చిన్న వయస్సులో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుండడంతో, రాజేష్ నిరుపేద కుటుంబం కావడంతో ఇట్టి విషయాన్ని స్థానిక నాయకులు రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కిరణ్ కుమార్ 2 లక్షల 50 వేల ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఎల్వోసీ మంజూరు పత్రాన్ని ఆసుపత్రిలో బాధితుడికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ ఎల్వోసీ ని మంజూరు చేయించిన నాగపురి కిరణ్‌కుమార్‌కి, ముఖ్యమంత్రి కేసీఆర్ జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్, హేమంత్, బాబు పాల్గొన్నారు

తహశీల్దార్‌ను కలిసిన బిఆర్ఎస్ మండల కమిటీ

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం నూతనంగా విధులు చేపట్టిన తహశీల్దార్ వినయలత ని బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ శు క్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మండల అధ్యక్షులు బస్వాగని శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గువ్వల మల్లేశం, మండల యూత్ అధ్యక్షులు గట్టగల్ల శ్రీహరి, నల్ల నర్సయ్య, తదితరులు ఉన్నారు.



మెట్ట వరి సాగుపై శిక్షణ

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలం జీడికల్ గ్రామం గ్రామంలోని పాల సెంటర్ ఆవరణలో సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆదర్శ ఎనబావి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆద్వర్యంలో శు క్రవారం మెట్ట వరి సాగుపై శిక్షణ అంతర్జాతీయ పరిశోధన సంస్థ వారి సహకారంతో శిక్షణ క్షేత్ర ప్రదర్శన చేయడం జరిగింది. మెట్ట వరి సాగువలన అనేక లాభాలు ఉన్నాయని సాంప్రదాయ పద్ధతిలో నీరు ఎక్కువగా వాడడం వలన భూమి చౌడువబారిన పడటం మిథెన్ విషవాయు విడుదల కావడం వాతావరణం వేడెక్కడం అధిక కూలీల వినియోగం భూగర్భ జలాలు తగ్గడం పై సమస్యలకు పరిష్కారం మెట్టవారి సాగు ఈ కార్యక్రమానికి వరి పరిశోధన సంస్థ డాక్టర్ వర్షా సింగ్ ,డాక్టర్ అనిర్బన్ నాథ్ ,జనగాం జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ,డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు డాక్టర్ అనిల్ డాక్టర్ మధు శేఖర్ ,సిఎస్ఐ సంస్థ డాక్టర్ రాజశేఖర్ , యాదవ రెడ్డి , చైర్మన్ పరకాల కష్ణ , నేలతల్లి ఏపీ సీఎం నుండి సీఈఓ సురేందర్ రెడ్డి, ప్రతినిధులు ,డైరెక్టర్ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

బిజెపి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-పాలకుర్తి



అంత్యోదయ ప్రజా సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని బిజెపి మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం 9 ఏళ్ల పాలనను పురస్కరించుకొని మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా శు క్రవారం పాలకుర్తిలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఇంటింటికి ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యం చేశారు. కేంద్రప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఇస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలేనని చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటుందని అన్నారు. సమాజంలో చిట్టచివరి వ్యక్తినుండి సంక్షేమ పథకాలు అమలు కావాలనే లక్ష్యంతో అంత్యోదయ వ్యక్తి అభివద్ధే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రైతులకు సుమారు 26000 తో వ్యవసాయ సబ్సిడీతో పాటు పి ఏం కిసాన్ యోజన పథకంలో 12కోట్ల మందికి ఏడాదికి 6వేలు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కడుదుల నిరంజన్, పట్టణ అధ్యక్షులు దుంపల సంపత్, ఓబీసీ మండలాధ్యక్షుడు పెనుగొండ సోమేశ్వర్, బీజేవైఎం మండల అధ్యక్షులు పూజారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఇలాఖాకు కూత వేటు దూరంలో రాజకీయ హత్యలు

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకష్ణ మాదిగ

నవతెలంగాణ-బచ్చన్నపేట



సీఎం కేసీఆర్ ఇలాఖాకు కూత వేటు దూరంలో రాజకీయ హత్యలు చోటు చేసుకుంటున్న సీఎంకు కనపించడం లేదని, రాష్ట్రాన్ని హత్యలు చేసే విధంగా తయారు చేస్తున్నాడని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం మండలంలోని పోచన్నపేట గ్రామంలో దళిత రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకృష్ణ కుటుంబీకులను కలిసి ఆయన మాట్లాడారు. ఆయన హత్యలో రాజకీయ కుట్ర దాగి ఉన్నదని, ఆగడాలకు అడ్డువస్తున్నారనే కుట్రతోటే సుఫారీ గ్యాంగ్‌తో కిడ్నాప్ చేసి హతమార్చడం దారుణమైన చర్య అని అన్నారు. హత్యకు కారకులైన సూత్రధారులను పాత్రధారులను గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. కిడ్నాప్ కు గురైన రోజే కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాధును పోలీసులు తీసుకొని సత్వరమే విచారణ జరిపితే అనుమానితులను అదుపులోకి తీసుకుంటే రామకష్ణ హత్య జరిగేది కాదని అన్నారు. కుటుంబ సభ్యుల అభిప్రాయం మేరకు ఈ హత్య ఎమ్మెల్యే ప్రోద్బలంతో తన అనుచరవర్గం పాల్గొన్నారని, హత్యతో సంబంధం ఉన్న వారిని గుర్తించి శిక్షించాలని అన్నారు. వీధుల పట్ల నిర్లక్ష్యం వహించి హత్యకు పరోక్షంగా సహకరించిన వారిని కూడా స్పస్పెండ్ చేసి నిందితుల జాబితాలో చేర్చి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగేంత వరకు రాజకీయ జోక్యాలకు తలొగ్గకుండ బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. మీరు వెంట మండల నాయకులు పాల్గొన్నారు.

జిపి ఉద్యోగ కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలి

గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా జేఏసీ చైర్మన్ రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ



గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలను జూలై 5వ తేదీ లోపు పరిష్కరించకుంటే జులై 6 నుండి నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని ఉద్యోగ కార్మికులకు గ్రామపంచాయతీ యూనియన్ జనగామ జిల్లా జేఏసీ చైర్మన్ రాపర్తి రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా జేఏసీ సమావేశానికి జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మల్లాచారి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా జేఏసీ జిల్లా చైర్మన్ రాపర్తి రాజు మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ సిబ్బందినందర్నీ పర్మినెంట్ చేయాలని, అన్నారు పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం మున్సిపల్ కార్మికుల వలె కేటగిరీల వారీగా వేతనాలు రూ. 15,600/-లు, రూ. 19,500/-లు, రూ.22,750/- లుగా పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, డిమాండ్ చేశారు కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, ఎ పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, జూన్ 5వ తేదీన గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఏసి పంచాయతీరాజ్ శాఖ ఎ కమీషనర్ గారికి 17 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీస్ ను అందజేయడం జరిగింది. అని తెలిపారు జెఏసి ఎ ఇచ్చిన డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని, లేని యెడల ఏ రోజునుండైనా రాష్ట్ర వ్యాప్తంగా నిరోధిక సమ్మె చేపడతామని తెలియజేయడం జరిగింది. రోజులు గడిచినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం జెఏసి డిమాండ్లపై స్పందించలేదని అన్నారు . ప్రధాన సమస్యల పైన ఎటువంటి స్పష్టత రాకపోవడంతో జెఏసి ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం జూలై 6వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపడతామని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఏసి రాష్ట్ర నాయకత్వం కమీషనర్ కు తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లిఈ సమావేశంలో జేఏసీ జిల్లా కన్వీనర్లు నా రోజు రామచంద్రం బత్తిని వెంకన్న బస్వ రామచంద్రం గుర్రం లాజర్ జేఏసీ జిల్లా మండల నాయకులు గొడిశాల సోమయ్య మేడే దయాకర్ జి శ్యామ్ శంకర్ కున్సోత్ శాంతమ్మ ఎల్లయ్య మూడ్ రాధిక ఎల్లమ్మ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఎంపీడీవో హత్య నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఎన్‌హెచ్ఆర్సీ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ జంగిటి నరేష్

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలో ఇటీవల జరిగిన రిటైర్డ్ ఎంపీడీవో, ఆర్టిఐ కార్యకర్త నల్ల రామకష్ణయ్య హత్యలో పాల్గొన్న హంతకులను, హత్యకు సూత్రదారులైన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్సి) జనగామ జిల్లా అధ్యక్షులు మిన్నలాపురం జలంధర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో లిజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిటి నరేష్‌లి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిటి నరేష్ మాట్లాడుతూ మొదటగ మే నెల 21 వ తేదీన నారాయణపూర్ గ్రామంలో సర్పంచ్ మసపేట రవీందర్ రెడ్డి అధ్వర్యంలో వ్యూహం రచించినట్టు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మంద కష్ణ మాదిగ ప్రస్తావించిన సందర్భంగా రవీందర్ రెడ్డినీ వెంటనే విచారణ జరిపి నిందితుల జాబితాలో చేర్చాలని ఎన్‌హెచ్ఆర్సీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిటి నరేష్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉంటుందని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను, చట్టాలను అనుసరించి అవినీతి అవినీతి అక్రమార్కులపై సత్యాగ్రహ పోరాటం ద్వారా ఆర్.టి.ఐ చట్టం ద్వారా అవినీతి అక్రమాలను వెలికితీసి సమాజంలో దోషులుగా చూపిస్తుంటే తట్టుకోలేని వ్యక్తులు ఇటువంటి హత్యలను చేయించడం దుర్మార్గమని అన్నారు. నల్ల రామకష్ణయ్య దేశానికి సేవ చేసిన రిటైర్డ్ ఎంపీడీవో అని అన్నారు. అవినీతి అక్రమాలను వెలికి తీయడానికి రాజ్యాంగం కల్పించిన బ్రహ్మాస్త్రమైన ఆర్టిఐ చట్టం ద్వారా పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నారని అన్నారు. ఆర్టిఐ కార్యకర్తను చంపడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని చంపినట్లే అని స్పష్టం చేశారు. నరేష్ మాట్లాడుతూ దోషులను వెంటనే అరెస్టు చేయాలని ఈ హత్యకు సూత్రధారులు అయినటువంటి నాయకులను,ప్రజాప్రతినిధులను ఎంతటి వారైనా చట్టాల ప్రకారం శిక్షించాలని రాష్ట్ర పోలీస్ డిపార్ట్మెంట్కు విజ్ఞప్తి చేశారు. అవినీతి అక్రమా లను కప్పిపుచ్చుకోవడానికి చట్టాలకు భయపడి నిజాయితీని నిరూపించుకోలేక హత్యలకు పాల్పడడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఏదేమైనా దోషులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థ మీద ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బక్క రవి,విజయభాస్కర్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో పారిశుద్ధ్య పనులు

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మాలోతు తరుణ్

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్



మండల కేంద్రంలోని శివునిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేత పారిశుద్ధ్య పనులు చేపిస్తున్న ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని అడిగిన ఎస్ఎఫ్ఐ నాయకుడు విజయ్ పైన దురుసుగా ప్రవర్తించిన ఉపాధ్యాయులచే క్షమాపణలు చెప్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మాలోతు తరుణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్య నేర్చుకోవడానికి వచ్చిన విద్యార్థుల చేత పారిశుద్ధ్య పనులు చేపించడం నిజంగా సిగ్గుచేటన్నారు. బంగారు తెలంగాణలో విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందంటే విద్యార్థులే పనివాళ్ళుగా మారి స్కావెంజర్లు కావాల్సి వస్తుందని ఊహించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈక్రమంలో అడిగేందుకు వచ్చిన విద్యార్థి నాయకులపై అక్కడే ఉన్న ఉపాధ్యాయులు దురుసుగా ప్రవర్తించి విద్యార్థుల చేత గోడలకు పట్టిన బూజులను తుడిపిస్తూ రూమ్లలో ఉడిపిస్తున్న తీరును ఖండిస్తున్నామని అన్నారు తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి ఇట్టి పనులు చేపించిన ఉపాధ్యాయుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాశాఖ కార్యాలయం ముందు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి

.జెడ్పీ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షులు సంపత్ రెడ్డి

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్



కాంగ్రెస్ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు సంపత్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ 9 సంవత్సరం కాలంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కెసిఆర్ విమర్శించే స్థాయి కాదని అన్నారు. నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి తప్ప మరో పార్టీకి చోటు లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఎంపిటిసిలు బెల్లపు వెంకటస్వామి, గుర్రం రాజు, తోట సత్యం, గ్రామ శాఖ అధ్యక్షులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, దేవయ్య, శ్రీనివాస్, యువజన నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు యాకాంతరావు

నవతెలంగాణ-పాలకుర్తి



దాతల సహకారంతో విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వీరమనేని యాకాంతారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు కాశెట్టి హేమలత 7500 విలువచేసే నోటు పుస్తకాలను బహుకరించడంతో సర్పంచ్ యాకాంతరావు విద్యార్థిని, విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నోటు పుస్తకాలు అందజేసిన దాత కాశెట్టి హేమలతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోగు ఆంజనేయులు, పాలకుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, ఏ కమిటీ చైర్మన్ గుండె సోమయ్య, ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాస్, ఏ. సంధ్యారాణి, డాక్టర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - స్టేషన్ ఘన్ పూర్

చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో కనకం అఖిల్ ప్రమాదవశాత్తు మరణించగా శుక్రవారం స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ పోలేపల్లి రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.



డివిఆర్ శర్మను సన్మానించిన ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్ ఘన్ పూర్

గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాలకు ధూప దీప నైవేద్యాలతో గ్రామాల్లోని అర్చకులకు జీవనోపాధి కల్పించేందుకు కషిచేసిన అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మను స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య శు క్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా డివిఆర్ శర్మ డివిజన్ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలతో అర్చకులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2049 పోస్టులను మంజూరు చేసిందని తెలిపారు. నియోజక వర్గానికి 15 పోస్టులు మంజూరయ్యాయని అన్నారు. ధూప, దీప నైవేద్యాలతో ఉపాధి అవకాశాలు పొందే అర్చకులకు నియామక పత్రాలను ఎమ్మెల్యే అందజేశారని డివిఆర్ శర్మ తెలిపారు. పోస్టులు మంజూరు కావడంతో చిలుపూరు లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న, అర్చకులు రవీందర్ శర్మ, మహేష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



దాతల సహకారం తో వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్నా ఆధ్వర్యం లో మండలం లోని వెంకటాపురం గ్రామంలో దాత పుప్పాల ఉపేందర్ ఆర్థిక సహకారంతో గ్రామంలోని కేవుల తండా ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు నోట్ బుక్స్ పలకలు పెన్నులు పెన్సిళ్ల అందజేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా యాకన్న మాట్లాడుతూ గ్రామంలో వద్దులకు గొడుగులు వాటర్ క్యాన్లు బకెట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని గ్రామంలో దాతల సహకారంతో ట్రస్టు ద్వారా ఇకముందు కూడా మంచి కార్యక్రమాలు చేపడతా మని అన్నారు సేవా ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రఘు, అంగన్వాడి టీచర్ వెంకటలక్ష్మి బోలగాని మహేష్, ధారావత్ రమేష్, సుధాకర్, సుమన్, వెంకన్న, సాయి, శివ, బోలగాని శీను, సుధాగాని సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

దళితుల జీవితాల్లో మార్పు కోసమే సర్వే

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

దళితుల జీవితాల్లో మార్పు కోసమే గ్రామీణ ప్రాంతాల్లో సర్వే నిర్వహిస్తున్నట్లు హైదరాబాదులోని సెంటర్ ఫర్ ఎకనామిక్, సోషల్ స్టడీస్ (సెస్) పరిశోధకుడు డాక్టర్ సిలువేరు హరినాథ్ తెలిపారు. హైదరాబాద్ లోనిఆర్థిక , సామాజిక అధ్యయన సంస్థ (సెస్) పరిశోధకుడు డాక్టర్ హరినాథ్ బందం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని మాటేడు గ్రామంలో దళిత కాలనీలో సర్వే నిర్వహించారు. దళితు లకు ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరు, వ్యవసాయ కుటుంబాలు దళితుల స్థితిగతులపై సమగ్ర అధ్యయనం నిర్వహించారు. కొద్దిపాటి భూమి ఉన్న దళితులు ఏ విధంగా సాగు చేస్తున్నారు, దానికై ఎంత పెట్టుబడి పెడుతున్నారు, పంట నష్టం వాటిల్లినప్పుడు ఏ రకమైన ఇబ్బందులు పడుతున్నారో దళితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం దళితులకు అమలు చేస్తున్న పథకాలతో లబ్ధి పొందిన వారి వివరాలు, వారు ఏ విధంగా ఆర్థికంగా వద్ధి చెందారనే అంశాలను సర్వేలో భాగంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్వే పర్యవేక్షకుడు, డాక్టర్ హరినాథ్ మాట్లాడుతూ....రాష్ట్రంలోని 400 గ్రామాల్లో పదివేల దళిత కుటుంబాలను కలిసి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో 8 గ్రామాలను ఎంచుకున్నామని, బతొర్రూరు మండలంలో మాటేడు, చింతలపల్లి, పెద్ద వంగర, కురవి మండలంలోని రాజోలు, కేసముద్రం మండలంలోని ధనసరి, గంగారం మండలంలోని మామిడిగూడెం, గూడూరు మండలంలోని రాజంపల్లి, మహబూబాబాద్ మున్సిపాలిటీలోని 2వ వార్డును సెస్ పరిశోధన నిమిత్తం ఎంచుకున్నట్లు పేర్కొన్నారు. నివేదిక వివరాలను సంస్థకు అందిస్తామని, తదనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం దళితుల సమగ్రాభివద్ధి కోసం పథకాలు రూపొందించేందుకు ఈ సర్వే దోహదపడుతుందని స్పష్టం చేశారు. సర్వేలో డాక్టర్ లోలపు తిరుపతి, ఈ. సునీల్, ఎం. రాజేష్, ఎం. యామిని, అఖిల్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

GENERAL NOTICE

మహారాజశ్రీ జనగామ ప్రధాన జిల్లా న్యాయమూర్తి కోర్టులో

G.W.O.P. 04 OF 2023

బిట్వీన్

1. పగిడిపాటి విజయ, భర్త : సురేష్, ఆగాపేట గ్రామము, నర్మెట మండలము జనగాం జిల్లా
2. పగిడిపాటి సురేష్, తండ్రి : ఆనందం, ఆగాపేట గ్రామము, నర్మెట మండలము జనగాం జిల్లా ...పిటిషనర్లు

మరియు

నిల్ ...రెస్పాండెంట్లు

పై నెంబరు 4 W.O.P.ని పిటిషనర్లు తన మైనరు కుమార్తె పగడిపాటి సాత్విక, వయస్సు 16 సం॥లు యొక్క భాగోగులు, విద్యా ఖర్చులు వగైరాల కొరకు మైనరు ఆస్తిని అమ్ముటకు పర్మిషన్ కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా సదరు పిటిషన్‌పై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరము లు వగైరాలు ఉన్న యెడల సదరు వ్యక్తులు అభ్యంతరములు తెలుపు కొనవల సినదిగా కోరుచు మహారాజ శ్రీ కోర్టు వారు జనరల్ నోటీస్ నిమిత్తం ది: 05/07/2023 నకు వాయిదా వేశినారు. కావున సదరు వాయిదా రోజు ఉ. గం॥ 10.50 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపనలు తెలుపుకొనవలసినది లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

Schedule : జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలోని చిన్న పెండ్యాల గ్రామము నుంచి రిజిస్ట్రేషన్ దస్తావేజు నెం. 3458/2017 ప్రకారం ప్లాట్ సర్వే నెం. 293//2, విం.లె 208.30 చ.గజములు గల ఖాళీ స్థలం హద్దులు తూ॥ 20.0 దారి, ప॥ బుల్లె రవి ప్లాట్, ఉ॥ మహేశ్వరి ప్లాట్, ద॥ బుల్లె రవి (అమ్మినవారి ప్లాట్)

// కోర్టు వారి ఆదేశానుసారం//

శ్రీరాం శ్రీనివాస్, అడ్వకేట్ ,

ఇ.నెం.1-2-348/1, సిద్దిపేట రోడ్,

జనగామ టౌన్ & జిల్లా - 506167

సెల్ : 9849495645, 7386553544

ఎస్సీ బిసీ,మోడల్ స్కూల్ హాస్టళ్లను ప్రారంభించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-నర్సింహులపేట



మండలంలో బిసి, ఎస్సీ.మోడల్ స్కూల్ హాస్టళ్లను ప్రారంభిం చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్‌చేశారు. మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపిడిఓ ఆఫీసు ముందు శుక్రవారం ధర్నా నిర్వహించి ఎంపీడీవోసత్యనారాయణకు వినతిపత్రం అందజేసి మధు మాట్లాడారు. స్కూల్ ప్రారంభం అయి దాదాపు 10 రోజులు గడుస్తున్నప్పటికి హాస్టల్లు ప్రారంభించక పోవడం ఏంటని ప్రశ్నించారు. అలాగే మోడల్ స్కూల్ హాస్టల్లో కరెంట్ సదుపాయం లేక విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనానరు. సరైన మరుగుదొడ్లు లేవన్నారు. వెంటనే హాస్టళ్లను ప్రారంభించి సౌకర్యాలు కల్పించాలని ఆయనడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ కందుకూరి యశ్వంత్, మండల నాయకులు మహేష్,గణేష్,నవీన్ ,ప్రవీష్,యాకేష్ తదితరులు పాల్గొన్నారు

విద్యుదాఘాతంతో ఆవు మృతి

నవతెలంగాణ-పెద్దవంగర

విద్యుదాఘాతానికి గురై ఆవు మతి చెందిన సంఘటన మండల పరిధిలోని చిన్నవంగర గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జల్గం సర్వయ్య కు చెందిన ఆవు మేతకు వెళ్లగా, ట్రాన్స్ ఫార్మర్ ఎర్తు వైర్లు తగిలి మతి చెందిందని బాధితుడు తెలిపారు. విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా సుమారు 40 వేలు నష్టం జరిగిందని, బోరున విలపించాడు. విద్యుత్ శాఖ వారిచే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

విద్యుదా ఘాతంతో పాడి గేదె మృతి

గార్ల: విద్యుదాఘాతంతో పాడి గేదె మతి చెందిన సంఘటన శుక్రవారం మండలం లో చోటు చేసుకుంది. పూమ్యతండాకు చెందిన పేద రైతు పఠాన్ ఖాజామియాకు చెందిన గేదె గ్రామంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద మేత మోస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై చనిపోయింది. గేదె విలువ 80 వేల రూపాయలు ఉంటుందని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధిత రైతు, రైతు సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ప్రజలు ఆదరిస్తుంటే ఓర్వలేక పోతుండ్రు

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాల్వచర్ల రాజు

నవతెలంగాణ -మహాముత్తారం

నియోజకవర్గ స్థాయిలో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నేతృత్వంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చొరవతో జరిగిన అభివృద్ధిని ప్రజలు ఆదరిస్తుంటే కాంగ్రెస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాల్వచర్ల రాజు అన్నారు. శుక్రవారం మహాముత్తరం గ్రామానికి చెందిన వేముల రాజయ్య కు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు మంజూరీ కాగా ఆయన అందజేసి మాట్లాడారు. నియోజకవర్గంలో తమ ఉనికి కోసమే కాంగ్రెస్ నాయకులు ఆరాటపడుతూ జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనతో చేసిన అభివద్ధికి ప్రజలకు చెప్పాలనే ఆలోచనతో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తుంటే దానిని తప్పు పడుతున్నారని అన్నారు. మండల ప్రజలు తమ ఓట్లు వేస్తే ఎమ్మెల్యేగా గెలిచి మండలానికి ఏం అభివృద్ధి చేశారో కాంగ్రెస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. నాలుగేండ్లలో ప్రస్తుత ఎమ్మెల్యే మండలానికి ఏదో చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చొరవతోనే మండల అభివద్ధి సాధ్యమైందని అన్నారు. అభివద్ధి గురించి ఆలోచన చేసే నాయకుడిని విమర్శిస్తే ప్రజలు సహించరని హితవు పలికారు. ప్రభుత్వాన్ని, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ని విమర్శిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, మహాముత్తారం ఎంపిటిసి శ్రీపతి సురేష్, యమన్ పల్లి సర్పంచ్ రత్నం బక్కయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు దోడ్ల రామచంద్రర్, యూత్ అధ్యక్షులు రాంబాబు మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి కాలిగోటికి సరిపోని వ్యక్తి

రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి : కాంగ్రెస్

నవతెలంగాణ - ములుగు

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాలిగోటికి సరిపోని రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డి విమర్శించడం నీ స్థాయి కాదని, నీ కారుకూతలు మానుకావాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొమ్మకంటి రమేష్ తెలిపారు. శుక్రవారం రమేష్ మాట్లాడుతూ నీకు పదవి వస్తే బుద్ధి మారుతుంది అనుకున్నాం కానీ మారలేదన్నారు. తెలంగాణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పని చేసిన వ్యక్తులను పక్కకు పెట్టి ఉద్యమ ద్రోహులకు పదవులు కట్టబెట్టిన నీచమైన చరిత్ర అతనిదేనన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన స్వగ్రామం దేవాగిరిపట్నంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు కట్టిన సంగతి మర్చిపోయావా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో ఊరు పేరు లేని వ్యక్తులకు పదవులు దక్కితే ఇట్లనే మాట్లాడుతారని, మలి దశ ఉద్యమ కారుడు శ్రీకాంత చారి తల్లికి ఓడిపోయే టికెట్ ఇచ్చి అవమానించిన ఘనత సతీష్‌రెడ్డిదేనని అన్నారు.స్వరాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన కానిస్టేబుల్ కిష్టయ్య కూతురు చదవ కుండానే డాక్టర్ అయినట్లు మాట్లాడటం సిగ్గు చేటని, ఉద్యమ కారుల కుటుంబాలను గౌవరవించాడినికి కెసిఆర్‌కు దశాబ్ది కాలం పట్టిందన్నారు. రేవంత్ రెడ్డి నీలాగా వాని విని చెప్పులు మోసి పదవులు తెచ్చుకోలేదని అన్నారు. తెలంగాణ ఉద్యమ కారుల వెన్ను విరిచిన ప్రభుత్వం మీదన్నారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో మీకు గుణపాఠం చెప్పడం ఖాయమని, ఖబర్దార్ సతీష్ రెడ్డి మా నాయకుడు రేవంత్ రెడ్డి పైన చేసిన వాక్యాలు వెనక్కి తీసుకోవాలన్నారు.

ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

నవతెలంగాణ- ములుగు

భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా కార్యాలయంలో ములుగు మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి నేపథ్యంలో కార్యకర్తలతో కలిసి వారి చిత్రపటానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాంప్రసాద్ ముఖర్జీ జనసంఘ్ ను స్థాపించి దేశంలో తొలి హిందూ రాజకీయ పార్టీని స్థాపించిన మొదటి వ్యక్తి ఆయన అని అన్నారు. అప్పట్లో కాశ్మీర్ విషయానికి సంబంధించి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ని వ్యతిరేకించి ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు ఉండరాదని దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని లేవనెత్తిన మహానాయకుడని వారి ఆశయాలు నేటికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పోరిక ఉత్తమ్ కుమార్, అసెంబ్లీ నాయకులు భూక్య జోహార్ లాల్, జిల్లా ప్రధానకార్యదర్శి నగరపు రమేష్, జిల్లా కార్యదర్శి శ్రీలమత్తుల రవీంద్రచారి, అధికార ప్రతినిధి దొంతిరెడ్డి వాసుదేవారెడ్డి, కార్యాలయ సహాయ కార్యదర్శి దొంతిరెడ్డి రవిరెడ్డి, బీజేవైఎం రాష్ట్రకార్యవర్గ సభ్యుడు దొంతిరెడ్డి రాకేష్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, బీజేపీ మండల ప్రధానకార్యదర్శి కోయిల కవిరాజ్,రమేష్,తిరుపతి,సురేష్,తదితరులు పాలుగోన్నారు.

ఫలించనున్న మాజీ ఎంపీ, ఆచార్యుని కృషి

కేంద్రీయ విద్యాలయం మంజూరుకు కదిలిన ఫైల్

నవతెలంగాణ - ములుగు

మాజీ ఎంపీ, ఆచార్య సీతారాం నాయక్ కషి పలించనుంది. ఆయన మహబూబాబాద్ ఎంపీగా బాధ్యతలు నిర్వర్తించిన సమయంలో సీఎం కెసిఆర్ ఆదేశానుసారం ములుగు జిల్లాకు కేంద్రీయ విద్యాలయం కోరుతూ ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ముందుంచారు. ఈ విషయమై స్పందించి కేంద్రం, కేంద్రీయ విద్యాలయాల డిప్యూటీ కమిషనర్ హైద్రాబాద్ వారిచే సీతారాం నాయక్ కి ఈ విషయం తెలియ చేస్తూ ములుగు జిల్లా కలక్టర్ కు పూర్తి నివేదిక సిద్ధం చేయాలని, ఈ నెల 28న వారి బందం ములుగు జిల్లాకు రానున్నట్లుఆ లేఖలో తెలిపారు. ఈ విషయమై ములుగు జిల్లా ప్రజలు హర్షం వ్యక్త%శీ% చేస్తున్నారు. ములుగు జిల్లా అభివద్ధి లో బాగంగా జిల్లా కలక్టర్ స్పందించి నివేదికలు త్వరితగతిన సిద్ధం చేస్తారని ఆశిస్తున్నట్లు మాజీ ఎంపీ సీతారాం నాయక్ శుక్రవారం తెలిపారు.

పెద్ద చెరువుకు సీతారామ ప్రాజెక్టు నీరు తరలించాలి

నవతెలంగాణ-బయ్యారం

మండల రైతాంగానికి జీవనాధారమైన బయ్యారం పెద్ద చెరువుకు సీతారాం ప్రాజెక్టు నీరు తరలించాలని, పెద్ద చెరువు కాల్వలకు శాశ్వత నిర్మాణాలను చేయాలని, తులారం ప్రాజెక్ట్ కాలవలను పూర్తిగా నిర్మించాలని డిమాండ్ చేస్తూఅఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రెండు రోజుల రిలే దీక్షలు శుక్రవారం ముగిశాయి. పెద్ద చెరువు అభివద్ధి పట్ల సీతారాం ప్రాజెక్టు నీటిని బయ్యారం పెద్ద చెరువు తీసుకురావడానికి ఎలాంటి కషి చేయట్లేదని ఆరోపించారు. కాకతీయ కాలం నాటి చెరువు ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల రోజు రోజుకు కుషించుకుపోతుందని అన్నారు. కాలువలు సరిగా లేక చివరి ఆయకట్టుకు నీరు అందట్లేదని తెలిపారు. చెరువు అభివద్ధి గురించి కాలువల నిర్మాణం గురించి రైతులు ఆందోళన చేసినప్పుడల్లా అధికార పార్టీ నాయకులు హామీలు ఇచ్చి రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. సీతారాం ప్రాజెక్టు నీటిని బయ్యారం పెద్ద చెరువుకి తరలిస్తామని చెప్పి ప్రజా ప్రతినిధులు చెప్పారని ఇప్పుడు అధికారులు నీరు రావట్లేదని అంటున్నారని, బయ్యారం, గార్ల మండలాలకు అందాల్సిన నీరు ఖమ్మం వైపు తీసుకుపోతుంటే ఇక్కడ ఎమ్మెల్యే, ఎంపీ, చివరకు మంత్రి కూడా తమకు ఏమి పట్టనట్టు వ్యవరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, మంత్రి సత్యవతి రాథోడ్ ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధతి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండ రాజన్న, గౌని ఐలయ్య, జగ్గన్న, కంబాల ముసలయ్య, సారిక శీను, నంబూరి మధు పాల్గొన్నారు.

అమరుడు ఎల్లన్న ఆశయసాధనకై పోరాడాలి

నవతెలంగాణ-గార్ల

యువకుడిగా ఉన్న దశలోనే దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టి చైతన్యపు దారుల వైపు ప్రజలను పయనించచేయడానికి కషి చేసిన వీరుడు చంద్ర కష్ణ మూర్తి అని సర్పంచ్ కుసిని బాబురావు అన్నారు. మండలంలోని మద్దివంచ గ్రామంలో న్యూడెమోక్రసి నాయకులు చంద్ర కష్ణమూర్తి(ఎల్లన్న) 27వ వర్ధంని శుక్రవారం ఎన్ డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గోదావరి లోయ ప్రతిఘ టన పోరాటానికి కేంద్ర బిందు వైన ఎల్లన్న రైతు-కూలీ రంగంలో వ్యవసాయ కూలీల, రైతాంగ సమస్యలపై గొంతెత్తి ప్రతిధ్వనించాడని అన్నారు. ఎల్లన్న ఆశయసాధనకు కషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు జి. భద్రయ్య,జి.మల్లేశం, యం. మహేష్ కుమార్, కె. వెంకన్న, శ్రీరాములు,వెంకన్న, రాంబాబు, రోషయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను వెంటనే ఇవ్వాలి

తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-బయ్యారం



అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యవర్గం ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో అఖిల భారత రైతు కూలి సంఘం మండల కార్యవర్గం ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..వ్యవసాయ సీజన్ ప్రారంభమైన రోహిణి కార్తె దాటిపోయినప్పటికీ విత్తనాలు ఎరువులు, రుణాల పై క్షేతస్థాయిలో ప్రభుత్వాలు రైతాంగానికి బ్యాంకు రుణాలతో పాటు విత్తనాలు, ఎరువులు, అందుబాటులో ఉంచాలని, ప్రణాళిక ప్రకటించ లేదని, గతంలో మొక్కజొన్న వద్దని వరి వేయ వద్దని రైతులను గందరగోళ పరిచారని ఆయన అన్నారు. నీటి సరఫరాను బట్టి ఏ ప్రాంతంలో ఏ పంట పండించాలో వ్యవసాయ శాఖ ఇప్పటికి ప్రకటించలేదని, ఏరువాక ప్రారంభంలోని విత్తనాలు సిద్ధం చేయాలని, ఏ పంటకైనా విత్తనాలే కీలకమని, ఉత్పాదకం నాణ్యమైన విత్తనంతో 30% అధిక దిగుబడి వస్తుందని, గతంలో రైతు తనకు కావలసిన విత్తనాన్ని తన సాగు భూముల్లో నుంచే ఉత్పత్తి చేసుకునేవాడని, విత్తన ఉత్పత్తిదారుడైన రైతును కార్పొరేట్ సంస్థలకు వినియోగదారునిగా చేశాయని అన్నారు. గతంలో ప్రభుత్వ సంస్థలైన తెలంగాణ విత్తనాభివద్ధి సంస్థ ఆక, మార్కెడ్, ఆయిల్ పెయిడ్, రైతులకు కావలసిన విత్తనాలను సరఫరా చేసేవని, నేడు ఆ సంస్థలన్నీ మహికో, మోన్ శాంటో తదితర కంపెనీల చేతులలో బంధీలయ్యాయని, స్థానిక కావేరి నూజివీడు విత్తన కమిటీ విత్తన కంపెనీలు కూడా కార్పొరేట్ కంపెనీలకు దళారులుగా తయారయ్యాయని అన్నారు. ఈ పరిస్థితిని నివారించాలని, తక్షణమే గ్రామ యూనిట్ గా తీసుకొని ఎవరికి ఏ విత్తనం కావాలో ఎరువులు ఎంత అవసరమో, పెట్టుబడి కావాల్సిన రుణ సౌకర్యం తక్షణమే రైతులందరికీ అందివ్వాలని అఖిల భారత రైతు కూలి సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు. వాస్తవ సాగుదారులైన కౌలు రైతులతో పాటు పోడు సాగుదారులందరికీ ఇన్పుట్ సబ్సిడీలు, పంట నష్టపరిహారం, పంట రుణాలు తక్షణమే అందజేయాలి, అన్ని రకాల విత్తనాలను సబ్సిడీలపై ఇవ్వాలని, క్రిమిసంహారక మందులు సరఫరా చేసిన కంపెనీలను అమ్మిన వ్యాపారస్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రైతుల పాత రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను, ఆర్.బి.ఐ నిబంధన మేరకు రైతాంగానికి 18 శాతం పంట రుణాలు వెంటనే అందజేయాలని, సమగ్ర పంటల బీమా పంటలన్నింటికీ వర్తింపజేయాలని, పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్న, కొత్త రామదాసు, నందగిరిసత్యం, దార పాపారావు, నిమ్మరబోయిన సహదేవ్, గుడిపోయిన రమేష్, ఉప్పరపల్లి మల్లేశం, రావుల బిక్షం, కీర్తి నాగేశ్వరరావు, కన్యబోయిన శ్రీనివాస్, తూలిస్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



రైతు సంఘాల రిలే నిరాహార దీక్షలు

విరమింపజేసిన జెడ్పీ చైర్మన్ కోరం

బీఎన్ గుప్తా (తులారం) ప్రాజెక్ట్‌కు అసంపూర్తిగా ఉన్న కాలువకు శాశ్వత పరిష్కారం చూపాలి

రైతు సంఘాల డిమాండ్

నవలతెలంగాణ-బయ్యారం

బయ్యారం మండల అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో గత 48 గంటలుగా చేపట్టిన రిలే నిరాహారదీక్షకు మద్దతుగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య హాజరై, దీక్షలో పాల్గొన్న రైతు సంఘాల నాయకులకు తన మద్దతు తెలిపి, రైతు సంఘ నాయకులతో దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను ఎమ్మెల్యేగా ఉన్నటువంటి తరుణంలో సాక్షాత్తూ తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసీఆర్ స్వయంగా టేకులపల్లి మండలంలోని రోళ్లపాడు గ్రామంలో సీతారామ ప్రాజెక్ట్ కు భూమిపూజ నిర్వహించడంతో ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని చెరువులు కుంటలు నిత్యం నీటితో నిండి మూడు పంటలు పండే రోజులు దగ్గరలోనే ఉన్నాయని సంబరపడ్డామని, అనంతరం జరిగిన ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓటమి పాలవడంతో మనకు రావాల్సిన నీటిని పక్క నియోజకవర్గాలకు తరలించుకుపోతున్నా కనీసం అడిగే దిక్కుమొక్కు లేకుండా పోయిందన్నారు. రానున్న రోజుల్లో సీతారామ ప్రాజెక్ట్ నీటిని ఇల్లందు నియోజకవర్గానికి తీసుకువచ్చే బాధ్యత తనదేనని రైతు సంఘాల నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు పోలేబోయిన వెంకటేశ్వర్లు, ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులు పాండు రాజు, నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, పెద్దినేని వెంకటేశ్వర్లు, నంధగిరి భద్రయ్య, పగడాల శ్రీనివాస్, కూసం రమేష్, బొగ్గారపు నాగేశ్వరరావు, గోపాల్, తొట్టి అశోక్, సుమన్,క్రాంతి, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేయాలి

ప్రత్యేక సమావేశానికి హాజరైన జెడ్పీ చైర్మన్ కోరం

నవతెలంగాణ-బయ్యారం

ఖమ్మం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేసి విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై దిశా నిర్దేశం చేశారు. అతికొద్ది రోజుల్లో మన అభిమాన నాయకుడు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు వారితో పాటుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన శ్రీనివాస్ రెడ్డి ప్రకటించిన అభ్యర్థుల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ భహిరంగ సభ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, భహిరంగ సభ విజయవంతం చేయడానికి ప్రతీ ఒక్కరూ గ్రామాల్లో, వార్డుల్లో యుద్ధ ప్రాతిపదికన సమావేశాలు నిర్వహించుకుని భారీగా ప్రజలను తరలించాలన్నారు.

ఘనంగా సంజీవ నాయక్ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ-బయ్యారం

సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని రామాలయం టెంపుల్లో సంజీవ్ నాయక్ పేరు మీద ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి, సేవాలాల్ సేన మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్, జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్, సేవాలాల్ రైతు సేన జిల్లా నాయకులు భూక్య లక్ష్మ నాయక్, నాగ, చిరంజీవి, సరిరాం, మంగీలాల్, వినోద్, కళ్యాణ్, కిషోర్, బానోతు బాలు, అజ్మీర సితీయా, రఘు, యశ్వంత్, కిమా, రమేష్, గుగులోతు రమేష్, మోహన్, శ్రీను, భాషా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆటపాట ధూం ధాంను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-బయ్యారం

ఈ నెల 25 వ తారీఖున మండల కేంద్రంలో జమిలి ఆధ్వర్యంలో జరిగే సాంస్కతిక ఉత్సవాల్లో భాగంగా అవార్డు ఫంక్షన్ ఆటపాట ధూంధాం జయప్రదం చేయాలని శుక్రవారం ధూం ధాం గోడ పత్రికలు ఆవిష్కరణ చేశారు. స్థానిక ఎమ్మెల్యే బానోతు హరిప్రియ నాయక్ హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ అవార్డు ఫంక్షన్ లో ప్రజా గాయని విమలక్క, సామాజిక కార్యకర్త అంబటి నాగయ్య కాటమ రాంబాబు, నాగరాజులను సన్మానం చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి ప్రముఖ కవులు, రచయితలు కళాకారులు పాల్గొననున్నారని అన్నారు. జబర్దస్త్ మిమిక్రీ తదితర సాంస్కతి కార్యక్రమాలు ఉంటాయని, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారని జయప్రదం చేయాలని కోరారు.

డాక్టర్ మురళి నాయక్ పరామర్శ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో ఇటీవల పడిగ వినోద, దోమటి రామాచారి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబసభ్యులను మహబూబాద్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళి నాయక్ రామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మురళి నాయక్ వెంట జిల్లా నాయకులు హేమ లత ,బ్లాక్ కార్యదర్శి చిట్టె వెంకన్న,మండల యూత్ అధ్యక్షులు బొల్లికొండ మధు,సహాయ కారదర్శి అర్నెం వీరస్వామి,మండల సీనియర్ నాయకులు పూజారి శంకర్,గూడూరు మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు హెచ్చు శివ,లక్ష్మీ నారాయణ,గోపగని మహేందర్ గౌడ్ పాల్గొన్నారు

మహర్షి పాఠశాలపై చర్యలు ఏవీ ?

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కే. సాయి కుమార్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహర్షి పాఠశాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని జిల్లా కార్యదర్శి కేలత్ సాయికుమార్ అధికారులను ప్రశ్నించారు. మహర్షి పాఠశాల వైఖరి పై శుక్రవారం మానుకోట డీవో రామారావుకు వినతిపత్రం సమర్పించి సాయికుమార్ మాట్లాడారు. ప్రభుత్వ నియమ నిబంధనలు విరుద్ధంగా పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ అమ్ముతున్న అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలలు ఇష్టనుసారంగా ఫీజులు పెంచి మధ్యతరగతి తల్లితండ్రుల దగ్గర జలగల్లాగా డబ్బులు గుంజుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ అండదండలతో విద్యార్థి సంఘాల నాయకులను బెదిరింపులకు గురిచేసి ప్రజాస్వామ్య హక్కులను ఖూనీ చేస్తున్నారని అన్నారు. విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తే ఏ ఒక్క ప్రైవేటు పాఠశాలను కూడా వదిలి పెట్టే పరిస్తితి లేదని హెచ్చరించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాలకు వత్తాసు పలుకుతున్న ఎంఈఓ పూల్‌చంద్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాల చర్యలు తీసుకునేంత వరకు పోరాటం ఆగదని. ఉద్యమం ఉధతం చేస్తామని హెచ్చరించారు. డీఈఓ రామారావు మాట్లాడుతూ ... తక్షణమే పాఠశాలపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని, ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు గుగులోత్ సూర్య ప్రకాష్ , బానోత్ సింహాద్రి, జిల్లా కమిటీ సభ్యులు కడారి ప్రవీణ్, పట్టణ నాయకులు రాకేష్ మోహన్ తదితరులు పాల్గొన్నారు

అర్హులందరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకుబ్

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకుబ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండలంలోని కంటయపాలెం గ్రామంలో ప్రజాసంఘాల పోరాట వేదిక మండల కమిటీ ఆధ్వర్యంలో కంటయపాలె లో ఇంటింటికి సర్వే నిర్వహించడం జరిగింది. సర్వే కి వెళ్ళిన బృందానికి ప్రజలు సమస్యలు తెలిపారు. అనంతరం యాకుబ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిందని, హామీలు అమలు చేయడంలో మాత్రం ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఎన్నికల ముందు అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. కానీ గ్రామంలో 22 ఇండ్లు మాత్రమే కట్టి చేతులు దులుపుకున్నారని అన్నారు. దళితులకు మూడెకరాల భూమి దళిత బంధు పథకాలు, హామీలకే పరిమితమైందన్నారు. గహలక్ష్మి పథకం కింద మూడు లక్షల రూపాయలు ఇస్తే ఇల్లు ఎలా పూర్తవుతుందని, డబల్ బెడ్ రూమ్ సగం కూడా పూర్తి కాదని ప్రజలు ఆందోళన చెందుతున్నారని, రూ.10 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కూడా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వయానా పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు దత్తత తీసుకున్న గ్రామంలో సమస్యలకు నిలయంగా ఉంటే మిగతా గ్రామాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. మంత్రి చొరవ తీసుకొని సమస్యలన్నిటిని పరిష్కరించకుంటే పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గజ్జి రామ్మూర్తి, రైతు సంఘం మండల అధ్యక్షులు జన్నపురెడ్డి సోమిరెడ్డి, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు మనేమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బోర స్వామి, జితేందర్ రెడ్డి, నాగన్న, ఉమా తదితరులు పాల్గొన్నారు.

'ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ-నరసింహుల పేట

మన తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు టిఆర్ఎస్ పార్టీ 2018 ఎన్నికల మేనిఫెస్టోలో ఉంచిన ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరు కి కార్పొరేషన్ లోన్ ఇవ్వాలని ఆర్యవైశ్యులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు . ఆర్య వైశ్య కుటుంబంలో చాలామంది పేద కుటుంబాలు ఉన్నాయని, ప్రభుత్వం స్పందించి కార్పొరేషన్ లోన్ ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో. వల్లం సోమయ్య. ఉపేందర్. బి మోహన్ రావు. బి సోమేశ్వరరావు. వంగపల్లి సీతారాములు. సిహెచ్ విక్రమ్. ఇమ్మడి నాగన్న. మాశెట్టి వెంకన్న. సిహెచ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

ఉద్యోగం రీత్యా దక్షిణాఫ్రికా వెళ్లిన యువకుడి తల్లిదండ్రులకు సన్మానం

నవతెలంగాణ-గార్ల

పిల్లలు ఉన్నతమైన చదువులు చదివి ఉద్యోగం సంపాదించడంలో తల్లి దండ్రలు కషి మరవలేనిదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోకాళ్ల రామచంద్రు అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన ఇమ్మడి గోవింద్- నిర్మల దంపతుల రెండవ కుమారుడు ఇమ్మడి రామకష్ణ ఉన్నత చదువులు చదివి ఉద్యోగం రీత్యా దక్షిణాఫ్రికాకు వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో పాఠశాల అధ్వర్యంలో రామకష్ణ తల్లిదండ్రులకు శుక్రవారం స్థానిక గోపాలపురం పాఠశాలలో శాలువా ను కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్రు మాట్లాడుతూ ఒకటి నుండి పదవ తరగతి వరకు స్థానిక ప్రభుత్వ పాఠశాల లో చదివిన రామకష్ణ ఉన్నత చదువులు చదివి దక్షిణ ఆఫ్రికా దేశానికి వెళ్లడం అభినందనీయం అన్నారు.రామకష్ణ తండ్రి ఇమ్మడి గోవింద్ మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు ఎదురైన తల్లిదండ్రులు తమ పిల్లల ను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించి తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్ రావు, భూక్య శివ, బి రాజేశ్వరి , వీరభద్రం , వీరన్న వీరస్వామి,గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

'ఆసరా' తో పేదలకు కొండంత భరోసా : శర్మ

నవతెలంగాణ- పెద్దవంగర

రాష్ట్రంలోని పేదలకు ఆసరా పెన్షన్లు కొండంత భరోసా కల్పిస్తున్నాయని మండల అభివద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, పోస్ట్ మాస్టర్ యుగంధర్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన పెన్షన్ దారులకు ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన నూతన పెన్షన్ కార్డులను వారు అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య శర్మ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు ఆసరా పెన్షన్లు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి,తపాలా సిబ్బంది అజీమొద్దీన్, బోగోజు భద్రయ్య చారి, యాకూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

కీర్తిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

మండలంలోని ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన స హ చట్టం జిల్లా అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్ల తండ్రి చర్లపల్లి తిరుమలయ్య ఇటీవలే మరణించగ మతుని కుటుంబ సభ్యులను బిజెపి అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి శుక్రవారం పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె వెంట రఘుపతి, బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

కాళేశ్వరం ఆలయాన్ని సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోనిశ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని శుక్రవారం ప్రిన్సిపాల్ చీఫ్ కంజర్వెటర్ ఫారెస్ట్(ఎఫ్‌సీఏ) మోహన్ చంద్ర పర్గెన్ దంపతులు సందర్శించారు. ముందుగా రాజగోపురం నుండి అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామి వారికి అభిషేకం చేశారు. అనంతరం ఆలయ ధర్మకర్త కామిడీ రాంరెడ్డి స్వామి వారి శేష వస్త్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో భూపాలపల్లి డిఎఫ్ఓ లావణ్య, డివిజనల్ అధికారి వజ్ర రెడ్డి, ఎఫ్ఆర్ఓ కమల,సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్ ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - ములుగు

మతురాలి కుటుంబానికి సాయం అందించి ములుగు,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహదయాన్ని చాటుకున్నారు. ములుగు జిల్లా కేంద్రానికి చెందిన నేత సారమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న తస్లీమా శుక్రవారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించారు.తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మహదేవపూర

మహదేవపూర్ మండలంలోనిరాపల్లి కోట గ్రామంలోశుక్రవారం ఉదయం కొయ్యల ముత్తయ్య అనారోగ్యంతో చనిపోయాడు. జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ ముత్తయ్యకు ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరమర్శించి ఆర్థిక సాయం చేశారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులుఉన్నారు. అదేవిధంగా సూరారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్ తండ్రి చనిపోగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపిటిసి మడకతిరుమల ప్రతాపరెడ్డి, తులసి మహేష్, సల్ల శంకర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మహిళలు జీవనోపాధి పొందాలి

ఎంపీపీ, జెడ్పీటీసీ రాజేశ్వరి, జ్యోతిర్మయి

నవతెలంగాణ-పెద్దవంగర

కుట్టు మిషన్ శిక్షణతో మహిళలందరూ జీవనోపాధి పొందాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దవంగర, అవుతాపురం రైతు వేదికల్లో జరిగిన కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథి హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు వారు సర్టిఫికెట్లు అందజేసి, మాట్లాడారు. ప్రతి ఒక్క మహిళా ఏదో ఒక నైపుణ్యాన్ని కలిగి ఉంటారని, ఆ నైపుణ్యాన్ని ఉపాధి పైపు మళ్ళించి, భవిష్యత్తులో ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. కుట్టు శిక్షణలో రాష్ట్రంలోనే పాలకుర్తి నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలకు మంత్రి ఎర్రబెల్లి ఉచిత కుట్టు శిక్షణ తో పాటు ఉపాధి కల్పించడం, ఉచితంగా మిషన్లు అందజేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బొమ్మరబోయిన కల్పన రాజు, ఏపీఎం నరేంద్ర కుమార్, సర్పంచులు వెనుకదాసుల లక్ష్మీ రామచంద్రయ్య శర్మ, సలిదండి మంజుల సుధాకర్, చింతల భాస్కర్, ధరావత్ రాజేందర్, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, ఎర్ర సబిత, ఈరెంటి అనురాధ, బానోత్ విజయ, సీసీలు పద్మ సుజాత, ఉపసర్పంచ్ శ్రీరామ్ రాము, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

అఖండ భారత్ స్వాప్నికుడు

శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ : సోమయ్య

నవతెలంగాణ-తొర్రూరు

బిజెపి పూర్వపు జన సంఘ్ వ్యవ స్థాపకులు స్వర్గీయ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ని బలిదాన దివస్ పేరు మీద యెటేటా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెతగాని సోమయ్య అన్నారు. శుక్రవారం స్థానిక విశ్రాంతి భవనం కూడలి లో తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్టికల్ 370 రద్దు చేయాలని పోరాటం చేసి కాశ్మీర్ జైలు లోనే తన ప్రాణాలను త్రణ ప్రాయంగా బలిదానం చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ప్రధాని నరేంద్రమోడీ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధన లో భాగం గా రెండవ సారి ప్రధాని పదవి బాధ్యతలు చేపట్టగానే ఆర్టికల్ 370 ను రద్దు చేసి ఆయన కు ఘన నివాళి అర్పించారు అని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్,జిల్లా కార్యదర్శి పరుపాటి రాంమోహన్ రెడ్డి, నాయకులు పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్, జలగం రవి,గట్ల భరత్,కుమ్మరి కుంట్ల.శివ,నూకల.నవీన్,పప్పుశెట్టి పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్ కోరం ఆశీర్వచనాలు

నవతెలంగాణ-బయ్యారం

మండల నాయకులు నుద్దునూరి లింగయ్య - యశోద దంపతుల మనువడి ప్రథమ జన్మదిన వేడుకకు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య హాజరై నాగ వెంకట శివ కార్తికేయను ఆశీర్వదించారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలేబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, పెద్దినేని వెంకటేశ్వర్లు, నందగిరి భద్రయ్య, పగడాల శ్రీనివాస్, కూసం రమేష్, బోగ్గారపు నాగేశ్వరరావు, పోతుగంటి సుమన్, తొట్టి అశోక్, భూక్యా నాగేశ్వరరావు, రావూరి సతీష్, క్రాంతి, కోడి అరుణ్, ఎస్.కే.పాషా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వితంతువులను గౌరవించాలి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

వితంతువులపై వివక్ష చూపరాదని, వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని బాలవికాస మండల కోఆర్డినేటర్ మద్దెల రమ, చింతలపల్లి గ్రామ సర్పంచ్ కాటం మల్లారెడ్డి తెలిపారు.ప్రపంచ వితంతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మండలంలోని చింతలపల్లి గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....వితంతువులు ఏదో ఒక రూపంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని,గహ బహిష్కరణ,గహ హింస, వివక్షత, మూఢాచారాలు, పేదరికం లాంటి ఎన్నో సమస్యల వలయంలో చిక్కుకొని బతుకుబండి లాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనునిత్య జీవితంలో సమస్యలను ఎదుర్కొంటున్న వితంతువులకు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం దర్గయ్య, ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, రాధిక,బాలవికాస ప్రతినిధులు శైలజ,కవిత, వెంకటమ్మ, చిలకమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.

పభుత్వ ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల పంపిణీ

నవతెలంగాణ-హన్మకొండ

జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం హనుమకొండలో శుక్రవారం 316 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం జిల్లా విద్యాశాఖ అధికారి సమక్షంలో జరిగింది . ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ఈ ట్యాబ్‌లను ఉపయోగించి ఉపాధ్యాయులు యుడైస్ డేటా ఎంట్రీ, ఎఫ్ఎల్ఎన్ డేటా ఎంట్రీ , మన ఊరు మన బడి, మధ్యాహ్న భోజనం, డేటా ఎంట్రీ, దీక్ష పోర్టల్ లో కంటెంట్ చూడడం మొదలగు వాటిని ఉపాధ్యాయులు తీసుకున్న ట్యాబ్‌లను స్కూల్ స్టాక్ రిజిష్టర్ లో ఎంటర్ చేసి స్కూలు ఈమెయిల్ ఐడితో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎండి.అబ్దుల్‌హై తెలిపారు. ఈకార్యక్రమం కోఆర్డినేటర్ పోరెడ్డి శ్రీనివాస్, ఏఎస్‌సి విజయ్, సిసిఓ లు సీఆర్పీలు, సమగ్ర శిక్ష సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు ఆర్థిక చేయూత

నవతెలంగాణ-ఆత్మకూరు



నిరుపేద కుటుంబాలు అనారోగ్యంతో మతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ లకిడే శివాజీ ఆర్థిక సహాయాన్ని అందించి వారికీ ప్రగాఢ సంతాపం తెలియచేశారు. శుక్రవారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లకిడే శివాజీ గ్రామంలో ఎవరు మతిచెందినా తన శక్తి కొలది ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబాలను ఓదార్చుతారు. మీకు నేను అండగా ఉంటానని అదర్యపడొద్దని మతుల కుటుంబాలకు భరోసానిచ్చారు. ఆయనతో పాటు తెలంగాణ ఉద్యమకారుడు లకిడే హరీష్ తదితరులు ఉన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

నవతెలంగాణ-కాజీపేట



రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం చేయడంతో సమానమని హనుమకొండ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్ అన్నారు. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కాజీపేట వారు హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో తల సేమియా బాధితుల కొరకు శుక్రవారం కాజీపేట నందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ బ్రాంచి మేనేజర్ కోలా శ్రీధర్, మార్కెటింగ్ మేనేజర్ ఎండి.షహీద్‌లు హాజరై ప్రారంభించారు. అనంతరం రక్త దానం చేసిన దాతలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్ మాట్లాడుతూ తలసేమియా బాధితులను కాపాడేందుకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినందుకు అభినందించారు. ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అభినందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ వరంగల్ సిబ్బంది, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై సామాజిక భద్రతపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-సంగెం



వాగ్దేవి కళాశాలల ఆడిటోరియంలో రామకష్ణాపురం గ్రామ మహిళలకు, పున్నెలు గ్రామంలో ప్రజలకు శుక్రవారం జి20, కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్, వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో సైబర్ సురక్ష ఇన్ రూరల్ ఇండియా (సైబర్ నేరాలు, సమాచార భద్రత) పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈఅవగాహన సదస్సును ఉద్దేశించి రిటైర్డ్ వింగ్ కమాండర్ శ్రీనివాస్ గరిగి మాట్లాడుతూ సెల్ ఫోన్స్, లాప్‌టాప్స్ లో ఇంటర్నెట్ వాడకం ఎక్కువగా, అపరిమితంగా , అజాగ్రత్తగా వాడుతున్న వారే ఎక్కువగా సైబర్ క్రైమ్ బారిన పడుతున్నారని ఇలాంటి వారంతా సైబర్ క్రైమ్ బారిన పడకుండా అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఎల్ క్యూబ్ సొల్యూషన్స్ ఫౌండర్ రమ పట్నాయక్ మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు, విద్యార్థినిలు తమ వివరాలను గోప్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.సెల్ ఫోన్స్ కి వచ్చే లాటరీ వచ్చిందని, కౌపన్స్ వచ్చాయని, ఓ ఎల్ ఎక్స్ వాహనాలు అమ్ముతామని సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 155260 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ప్రకాష్, వైస్-ప్రిన్సిపాల్ డా.తిరుపతి రావు, హెడ్స్ డా.సత్యవతి, డా.తన్వీర్ జహన్, డా అయేషాభాను, గ్రామ సర్పంచ్ దేవేందర్ గౌడ్, బ్యాంక్ అధికారులు అనిల్, ప్రశాంత్ అధ్యాపకులు సలీమ్ జీవాని, మాహేశ్, పల్లవి, మహేశ్వరి, గ్రామ ఆశ వర్కర్స్, గ్రామ పంచాయతీ సిబ్బంది , స్టూడెంట్ చైర్ పర్సన్ రమణ కుమార్, కిరణ్ కుమార్ గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-కెయు క్యాంపస్



తెలంగాణ రాష్ట్రంలో 13 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను అందరినీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి శుక్రవారం తెలంగాణ ఆల్ యూని వర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలోని యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు ధర్నా చేయడం జరిగింది. దీనికి తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 13 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 1356 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు, డిగ్రీ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులు, పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయడం జరిగింది కాని యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని ఈ రోజు వరకు కూడా రెగ్యురై జేషన్ కాకపోవటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులనులందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కో-చైర్మన్ జరుపుల చందూలాల్, ఉమెన్స్ కన్వీనర్ మధుశ్రీ, డాక్టర్ మధుకర్ రావు, డాక్టర్ గడ్డం కష్ణ, డాక్టర్ కల్పన, స్వప్న, డాక్టర్ చీకటి శ్రీనివాస్,, డాక్టర్ సంగీత్ కుమార్, శశిధర్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ లక్ష్మారెడ్డి, జి.కిషన్, డాక్టర్ భిక్షపతి, సంతోష్, ఏ.శిరీష, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వర్తించాలి

డిపిఓ కల్పన

నవతెలంగాణ-ఖానాపురం



పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వర్తించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా పంచాయతీ అధికారిని కటకం కల్పన అన్నారు. ఈ సందర్భంగా వారు మండ లంలోని రాగంపేట గ్రామప ంచాయతీని సందర్శించారు. సందర్శనలో భాగంగా గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. అన్ని రికార్డులు అప్ టు డేట్ ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ సాధారణ సమావేశాలు, గ్రామసభలు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేసుకొని తీర్మానం రిజిష్టర్‌లో రాసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామంలోని డంపింగ్ యార్డ్ ను సందర్శించారు. ఇంటింటికి ట్రాక్టర్, ట్రాలీ సహాయంతో తడి పొడి చెత్త సేకరించాలని సూచించారు. సేకరించిన తడి పొడి చెత్త ద్వారా కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవాలన్నారు. డంపింగ్ యార్డ్ లో కంపోస్టు ఎరువు తయారు చేసి గ్రామ పంచాయతీకి అదనపు ఆదాయం చేకూర్చుకోవాలని తెలిపారు. రోజువారి పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. రానున్నది వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. డిపిఓ వెంట మండల పంచాయతీ అధికారి పసరగొండ రవి, కార్యదర్శి వరుణ్, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలివ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుక రాఘవులు

నవతెలంగాణ-ధర్మసాగర్



అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుక రాఘవులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ శాఖ కార్యదర్శి వల్లెపు రమేష్ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలకు పట్టాలివ్వాలని నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుక రాఘవులు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు అమలుపరచిన దాఖలాలు లేవని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరో మూడు లక్షల రూపాయలతో నివేశ స్థలాలు ఉన్నవారికి మూడు విడతలుగా డబ్బులు విడుదల చేస్తానని చెప్పుతున్న ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మండలంలోని ముప్పారం గ్రామంలో సర్వేనెంబర్ 585 లో ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని వారికి వెంటనే అధికారులచే సర్వే నిర్వహించి, పట్టాలు జారీ చేసి ఈ మూడు లక్షల గృహలక్ష్మి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహసిల్దార్ మర్కాల రజినికి డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని సమర్పించారు. ఇందుకు తహశీల్దార్ రజిని సానుకూలంగా స్పందించి పై అధికారుల దష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు అరుగురు భాగ్య లక్ష్మి వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వెల్దురి ప్రమీల, మండల ఉపాధ్యక్షులు మోడం రాజేశ్వరి, మండల కమిటీ సభ్యులు బత్తిని లావణ్య, మోడం కవిత, కర్నే దీప, మేకల తిరుపతి, మేకల సరిత, ముంజ

ఉమారాణి, కందుకూరి ప్రభాకర్, కందుకూరి జయరాజ్, కందుకూరి సుగుణ, చిట్యాల కమలాకర్, కందుకూరి రేణుక, బరిగెలు ఉపేంద్ర, కందుకూరి నాగులు తదితరులు పాల్గొన్నారు.

అప్పనంగా అప్పలోనుకుంటను తవ్వేస్తున్నారు

బొల్లికుంట కమ్యూనిటీ హాల్‌కని అక్రమ మట్టి దందా..

కాంట్రాక్టర్ అవతారం ఎత్తి మొరం దండుకుంట్టున్న అధికార పార్టీ గ్రామ నాయకుడు

పట్టించుకోని రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు

నవతెలంగాణ-మట్టేవాడ



నగరానికి కూత వేటు దూరంలో ఉన్న బొల్లికుంట గ్రామ శివారులోని అప్పలోని కుంట చెరువుకు గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులతో ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. బొల్లి కుంట గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణా పనులకు కాంట్రాక్టర్ గా అవతారం ఎత్తిన మాజీ కార్పొరేటర్ భర్త కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి బయట నుండి మట్టిని కొనుగోలు చేసి కమ్యూనిటీ హాల్‌లో పోయాల్సి ఉండగా అధికారులు సన్నేం చేస్తారనే ధీమాతో అప్పలోని కుంట చెరువును మట్టి తవ్వకాలకు అడ్డాగా చేసుకొన్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇష్టం వచ్చినట్లు జెసిబి తో తవ్వుతూ ట్రాక్టర్లలో మొరాన్ని యధేచ్ఛగా తరలిస్తూ గ్రామంలోకి, బయటకు మట్టిని తరలిస్తూ వేల రూపాయలు జేబులు నింపుకుంటున్న వైనంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు యధేచ్ఛగా చెరువులో మట్టిని తోడుతూ ఊరిలో నుండి ట్రాక్టర్లలో మట్టి వెళుతున్నా గ్రామంలో ఉంటున్న వీఆర్ఏలకు, సంబంధిత ఇరిగేషన్ అధికారులకు తెలియక ఉంటుందా అని గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికే చెరువుకు సంబంధించిన శిఖం భూమిని కొందరు కబ్జా చేసి అక్రమ మార్గాన పట్టాలు చేసుకున్నారని ఇప్పుడేమో నిర్మాణాల పేరుతో చెరువును ఇష్టం వచ్చినట్లు లోతుగా గుంతలు తవ్వుతున్నారని తమ గోడును వెళ్ళబోసుకుంటున్నారు. ఎవరి ఇష్టాన వారు చెరువులో తవ్వు కుంటూ పోతూ పెద్ద పెద్ద గుంతలు చేస్తూ చెరువులోకి వచ్చిన నీరు గుంతల్లో నిల్వ ఉండేలా చేస్తున్నారని తమ పొలాల్లోకి నీరు రాకుండా పంట పొలాలు ఎండిపోయేలా చేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. గతంలో ఇలానే గుంతలు తవ్వడం వల్ల ఆ గుంతల్లో పడిపోయి పశువులు చనిపోయిన సందర్భాలు ఉన్నాయని మనుషులు పడి చనిపోయే ప్రమాదం పొంచి ఉందని ఇకనైనా ప్రభుత్వ అధికారులు స్పందించి చెరువును కాపాడాలని, చెరువులో మట్టిని అక్రమంగా తవ్విన వారిపై చర్యలు కఠినంగా తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. దీనిపై సంబంధిత ప్రభుత్వ అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

బాలవికాస ఆధ్వర్యంలో అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం వేడుకలు

నవతెలంగాణ-ఐనవోలు



మండలం పెరుమాండ్ల గూడెం గ్రామంలో 65 మంది గ్రామస్తులు, విద్యార్థులతో అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం సందర్భంగా అవగాహన సమావేశం, ర్యాలీ నిర్వహించడం జరిగింది. లక్షలాది మంది వితంతువులు ఎదుర్కొంటున్న పేదరికం, అన్యాయాన్ని పరిష్కరించడానికి కేటాయించిన ప్రత్యేకమైన రోజు ఇది. సమాజం వారి పట్ల ఎలా వ్యవహరిస్తుందనేది చాలా ముఖ్యం. ఆలోచించవలసిన విషయం అని బాలవికాస కోఆర్డినేటర్ ఎండీ. శంషోద్దీన్ అన్నారు. గ్రామంలో ఉన్న వితంతువులు మూఢాచారాల పేరు మీద తాము అనుభవిస్తున్న క్షోభ గురించి వివరించి కన్నీరు మున్నీరైనారు. గ్రామ సర్పంచ్ పిడుగు రజిత మాట్లాడి బాలవికాస సంస్థకు కతజ్ఞతలు తెలిపారు. అనంతరం వితంతువుల వివక్షత నిర్మూలన కొరకు తాము గ్రామంలో ప్రయత్నిస్తామని గ్రామస్తులు అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, పంచాయతీ కార్యదర్శి సదానందం, పిడుగు లింగయ్య, తక్కలపల్లి స్వరూప, కవిత, బొల్లెబోయిన సునీత, శ్రీనివాస్ కావాటి బజ్జెల్, కొమురయ్య, కందికొండ లింగమూర్తి, పిడుగు రవి, పిడుగు ఎల్లయ్య, కత్తుల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వితంతు వివక్షతను అరికడదాం

నవతెలంగాణ- కాజీపేట



వితంతువులపై వివక్షత అరికట్టాలని బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరి రెడ్డి అన్నారు. కాజీపేట నందు గల బలవికాస ట్రేనింగ్ సెంటర్ నందు 800 మంది వితంతువులతో అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల వికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరి రెడ్డి మాట్లాడుతూ వితంతు వివక్షతను మానవ హక్కులు ఉల్లంఘనగా పరిగణించిన బాలవికాస వితంతువుల పై జరుగుతున్న వివక్షతను రూపుమాపుటకు గత 13 సంవత్సరాలుగా వితంతు వివక్షత విముక్తి ఉద్యమ సమాఖ్య ద్వారా సామాజిక ఉద్యమానికి నాంది పలికి జాతీయ, అంతర్జాతీయ సభలు, సమావేశాలు, వర్కషాపులు, సెమినార్లు నిర్వహిస్తూ కులమత రాజకీయాలకు అతీతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తూ, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగుతూ వితంతు హక్కుల పరిరక్షణకు ప్రయత్నం చేస్తుందన్నారు. ఐక్యరాజ్య సమితి అధికారికంగా జూన్ 23న వితంతు దినోత్సవాన్ని ప్రకటించినా ఈ రోజును పరిగణలోకి తీసుకోకపోవడం శోచనీయమన్నారు. వితంతువుల అభివద్ధి, సంక్షేమం కొరకు ప్రభుత్వాలు సమాలోచన చేసి వారికి ప్రత్యేక అవకాశాలు కల్పించాలన్నారు. వితంతువుల కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని, తద్వారా వారి వ్యాపారాలు, చదువులు, ఆరోగ్యం కొరకు ఉపయోగపడుతాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా మహిళా నాయకులు లలిత యాదవ్ మాట్లాడుతూ ప్రతి మహిళ వితంతువుల పట్ల వివక్షత చూపకుండా తోటి మహళలకు సమ గౌరవం ఇవ్వాలని, మార్పు మనలోనే రావాలని కోరారు. మహిళలు ఒకరికొకరు తోడుగా ఉండి వివక్షతను అడ్డుకోవాలని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురుచూడకుండా ఆడవాళ్ళంటే ఆదిశక్తిని, భర్త చనిపోయినంత మాత్రాన అధైర్యపడవద్దన్నారు. బిజెపి పార్టీ మహిళా అధ్యక్షులు రావు పద్మ మాట్లాడుతూ సమాజంలో మహిళ అంటేనే చిన్న చూపుకు గురవుతున్నారని. లైంగిక వేధింపులకు, అత్యాచారాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమాలో జనవికాస అధ్యక్షులు లూర్దు మర్రెడ్డి, బాలవికాస సీనియర్ మేనేజర్ లత, మంజుల, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వసంత, జ్యోతి, సరల తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నర్సంపేట

డిగ్రీ విద్యార్థి సాయికుమార్ మతికి కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎబిఎస్ఎఫ్, యుఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యు, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. విద్యార్థి సాయికుమార్ కుటుంబ సభ్యుల ఆందోళనకు మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరిపించి ఈ మతికి కారణమైన డిపార్టుమెంటల్ ఆఫీసర్, ఇన్విజిలేటర్ , యాజమాన్యం పై తగు చర్య తీసుకోవాలన్నారు. మతుని కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే స్పందించి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా తోపాటు కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. గిరిజన విద్యార్థిని బలి తీసుకున్న ఎగ్జామ్ ఎన్విజిలెటర్ కు యాజమాన్యం మద్దతివ్వడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో బొట్ల నరేష్ , దిడ్డి పార్థసారథి, గుర్రం అజయ్, మొగుచర్ల సందీప్, వర్షం తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని అనంతారం గ్రామానికి చెందిన చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్ చెల్లెలు నీల పద్మ ఇటీవల మతి చెందగా శుక్రవారం వర్ధన్నపేట నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ మతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె తో పాటు నాయకులు ధోని సంపత్, గరికపాటి రామా రావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ జడ్పీటిసీ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని అనంతారం గ్రామంలో చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్ సహోదరి, మాజీ విఆర్ఓ సతీమణి ఇటీవల మతి చెందగా మాజీ జడ్పీటిసిలు మేడిశెట్టి రాములు, పంతులు నాయక్‌లు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే బూరుగుమల్ల లో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్ ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని స్వగహంలో విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించి ధైర్యాన్ని నింపారు.ఆయనతో పాటు జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రంగు కుమార్, అనంతరం సర్పంచ్ తౌటి దేవేందర్, అధ్యక్షుడు రతన్, పర్వతగిరి వార్డు సభ్యులు కంటేం ఏకాంతం, విశ్రాంత ఉపాధ్యాయులు అక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న జీపు జాత

నవతెలంగాణ-భీమదేవరపల్లి



రాష్ట్ర వ్యాప్తంగా ఐసీడీఎస్ సమస్యల పరిష్కారం కోసం జీపు జాత జరుగుతుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ తెలిపారు. హనుమకొండ జిల్లాకు ఈనెల 28న జీపు జాత వస్తున్నందున సంబంధించిన వాల్ పోస్టర్లను అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లతో కలిసి ముల్కనూర్ లో వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ దశలవారీగా ఐసీ డీఎస్ కు బడ్జెట్ తగ్గిస్తూ నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం కనీస వేతనం అమలు చేయాలన్నారు పెన్షన్ ఈఎస్ఐ,

ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ అమలు చేయాలన్నారు ఐసీడీఎస్ ను నిర్వీర్యం చేయడానికి నిరసిస్తూ జూలై 10న ఆల్ ఇండియా డిమాండ్ ఏ గా ప్రకటించనైనదని తెలిపారు. కలెక్టరేట్ ఎదుట ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు. జూలై 16 నుండి ప్రారంభమైన జీపు జాత 30 తేదీ వరకు తెలంగాణలో కొనసాగుతుందన్నారు. జీపు జాతను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకురాళ్ళు కె.జమున, కానుకుంట్ల రమాదేవి, జనగాని స్వరూప తంగళ్ళపల్లి స్వరూప, పెనాల శోభ, రాధా వీరలక్ష్మిలు పాల్గొన్నారు.

ఇంటి దారిని పునరుద్ధరణ చేయాలి

అసమానతల నిర్మూలన పోరాట సమితి

నవతెలంగాణ-కమలాపూర్



మొగిలిచర్ల లక్ష్మమ్మ ఇంటికి దారిని పునరుద్దరించాలని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో కమలాపూర్ నుండి హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్రను శుక్రవారం చేపట్టింది. గత రెండు సంవత్సరాల క్రితం మొగిలిచర్ల లచ్చుమ్మ కుటుంబం పై అదే కులానికి చెందిన మొగిలిచర్ల భిక్షపతి(ప్రభుత్వ ఉపాధ్యాయుడు) దాడి చేసి వాళ్ళ కోడలు శిరీష, పిల్లలు విలాస్, అన్వేష్ లను గాయపరిచి వారి ఇంటి దారిని కబ్జా చేశారని బాధితులు ఆరోపించారు. అంతేకాకుండా బాధితులపై అక్రమ కేసులు నమోదు చేయించి బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయంలో బాధితులు కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే బాధితులపైనే కేసులు పెట్టి నిందితులను వదిలేశారన్నారు. తమకు న్యాయం జరగాలని మండల తహసీల్దారు, మండల పంచాయతీ ఆఫీసర్, గ్రామ సర్పంచ్, గ్రామ సెక్రెటరీ మొదలుకొని ముఖ్యమంత్రి వరకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని వాపోయారు. అయినప్పటికీ న్యాయం జరగలేదు న్యాయం కోసం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కు కూడా ఫిర్యాదు చేశారు. మానవ హక్కుల కమిషన్ జిల్లా కలెక్టర్, వరంగల్ పోలీస్ కమిషనర్‌లను విచారణ జరిపి మొగిలిచర్ల లచ్చుమ్మ కుటుంబానికి న్యాయం చేయమని ఆదేశాలిచ్చినప్పటికీ ఇంతవరకు న్యాయం జరగలేదు. ఇటువంటి స్థితిలో బాధితులకు అండగా కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి సంఘీభావం తెలియజేస్తూ న్యాయం చేయమని మండల తహశీల్దార్‌ను, పంచాయతీ ఆఫీసర్‌ను, సెక్రటరీని, సర్పంచ్‌లను జిల్లా కలెక్టర్ ను కలిసింది. అయినా న్యాయం జరగకపోయేసరికి ఫిబ్రవరి నెలలో మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. అయినప్పటికీ న్యాయం జరగలేదు. అందువల్ల శుక్రవారం కమలాపూర్ నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు రెండు రోజులు పాదయాత్ర చేసి మొగిలిచర్ల లచ్చుమ్మకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, బుద్ధి జీవులు స్పందించి న్యాయం కోసం అండగా ఉండాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ పాదయాత్రను ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య ప్రారంభించారు. ఈ పాదయాత్రలో రాష్ట్ర అధ్యక్షులు గురుమిళ్ళ రాజు, హనుమకొండ జిల్లా కన్వీనర్ తంపుల మొగిలి, రాష్ట్ర కమిటీ సభ్యులు గోవిందు, మోహనకష్ణ, సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గన్నారం సరోజన, విజయమ్మ, జై భీమ్ పూలే అసోసియేషన్ నాయకులు గాదర్ల చిన్న తదితరులు పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో బాధితులు మొగిలిచర్ల లచ్చుమ్మ, మొగిలిచర్ల శిరీష, ఆమె కుమారులు విలాస్, అన్వేష్ కూతురు స్పందన తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నడికూడ



మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద విలేజ్ ప్రాజెక్ట్ మేనేజర్ గోవిందుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో డిజిటల్ విలేజ్ సెంటర్(సీఎస్‌సీ)ను ముఖ్య అతిధులుగా స్థానిక సర్పంచ్ ఊర రవీందర్ రావు, నడికూడ మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు) హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేజ్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో ఒక గ్రామాన్ని డిజిటల్ విలేజ్ గా ఎంపిక చేసి 14సంవత్సరాలనుండి 50 సంవత్స రాల ఆసక్తి గల వారికి ఉచితంగా కంప్యూటర్ శిక్షణ, డిజిటలైజేషన్ కార్యక్రమం గురించి అవగా హన కల్పిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఊర రవీందర్ రావు, నడికూడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు) మాట్లాడుతూ నడికూడ మండల కేంద్రంలో డిజిటల్ విలేజ్ సెంటర్ ని ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు, మహిళలు, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, లక్ష్మిప్రసన్న, వనిత, కవిత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులుగా శ్రీపతి గోపిగౌడ్

నవతెలంగాణ-హన్మకొండ



తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా శ్రీపతి గోపి గౌడ్ నియమితులయ్యారు. శుక్రవారం హైదరాబాద్ లోని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ గౌడ సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా శ్రీపతి గోపి గౌడ్‌ను నియమిస్తూ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ నియామక పత్రాన్ని అందివ్వడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన శ్రీపతి గోపి గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్థులను ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో అభివద్ధి చెందే విదంగా అందరి సహకారం తో రాజకీయ పార్టీలకు అతీతంగా జిల్లాలో ఉన్న దాదాపు ఒక లక్ష మంది గౌడ కులస్థులను ఒకతాటి మీదికి తీసుకొని వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానన్నాడు. ఈ సందర్భంగా గోపి గౌడ్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించి న గౌడ సంఘం పెద్దలు బైరి రవికష్ణ గౌడ్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, మొగుళ్ళ అశోక్ గౌడ్, తీగల లక్ష్మణ్ గౌడ్, చిర్ర రాజు గౌడ్‌లకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పట్టాపురం ఏకాంతం గౌడ్, నాచగోని రాజయ్య గౌడ్, పల్లె వెంకట్ గౌడ్, శ్రీపతి ప్రభాకర్ గౌడ్, మామిండ్ల శ్రీనివాస్ గౌడ్, గడ్డం రామచందర్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.